News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :312 | ఖమ్మం | శుక్రవారం,డిసెంబర్ 22, 2023 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం పనుల్లో రూ.10 వేల కోట్లు తిన్నారు!

### కరెంటు బాగోతాలపై ఒప్పందాలపై న్యాయ విచారణ

### రేవంత్‌రెడ్డి వర్సెస్ అక్బరుద్దీన్.. కోమటిరెడ్డి బ్రదర్స్ వర్సెస్ జగదీశ్‌రెడ్డి..

### సవాళ్లకు ప్రతిసవాళ్లు.. ఆరోపణలకు ప్రత్యారోపణలు..

**విద్యుత్తు రంగంపై అధికార, విపక్షాల వాగ్వాదంతో అసెంబ్లీ గురువారం అట్టుడికింది! గత పదేళ్లలో రాష్ట్ర డిస్కమ్‌లు రూ.50,275 కోట్ల నష్టాలను మూటగట్టుకున్నాయంటూ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. యాదాద్రి థర్మల్ పవర్ పనుల్లో పదివేల కోట్లు తిన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిపై విరుచుకుపడగా.. సిటింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని జగదీశ్‌రెడ్డి సవాల్ విసిరారు! దాన్ని స్వీకరించిన సీఎం రేవంత్.. గత ప్రభుత్వం కుదుర్చుకున్న విద్యుత్తు ఒప్పందాలపై, పవర్ ప్రాజెక్టులపై న్యాయవిచారణ జరిపిస్తామని ప్రకటించారు!! బీఆర్ఎస్ సర్కారును వెనకేసుకొచ్చిన అక్బరుద్దీన్‌పైనా ముఖ్యమంత్రి రేవంత్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.**



సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణలో కాలిపోతున్న మోటర్లు, పేలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు, రైతుల ఆత్మహత్యల గురించి.. ప్రజల సెంటిమెంటును గత ప్రభుత్వం తమ ఆర్థిక ప్రయోజనాలకు వినియోగించుకున్న తీరు గురించి.. బయటకు రావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలపై, పవర్ ప్రాజెక్టులపై జ్యుడీషియల్ విచారణ చేపట్టాలని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రభుత్వానికే సవాల్ విసిరారని.. దాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ.. ఛత్తీసగడ్ ఒప్పందం, భద్రాద్రి పవర్ ప్రాజెక్టు నిర్మాణంలో కాలంచెల్లిన టెక్నాలజీతో చేసిన దోపిడీ, యాదాద్రి ?థర్మల్ ప్రాజెక్టుకు సంబంధించి బీహెచ్ఈఎల్‌తో ఒప్పందంలో అవినీతిపై న్యాయ విచారణ జరిపించడానికి అసెంబ్లీ వేదికగా ఆదేశాలు ఇస్తున్నామని ప్రకటించారు. "ఇంధనశాఖపై

వివరాలు 2లో..

- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సవాల్ విసిరిండు.. మేం స్వాగతిస్తున్నాం
- ఛత్తీస్‌గఢ్ ఒప్పందంతో రూ.1,362.42 కోట్ల భారం
- భద్రాద్రి పవర్‌ప్రాజెక్ట్ నిర్మాణంలో పాత టెక్నాలజీతో దోపిడీ
- బీహెచ్ఈఎల్‌తో 'యాదాద్రి ?థర్మల్' ఒప్పందంలో అవినీతి
- ఈ అంశాలపై న్యాయ విచారణకు ఆదేశిస్తున్నాం: రేవంత్
- మంత్రి కోమటిరెడ్డి ఆరోపణ.. సిటింగ్ జడ్జితో విచారణకు జగదీశ్‌రెడ్డి డిమాండ్ '



## సింగరేణి ఎన్నికలు 27నే యథావిధిగా నిర్వహించాల్సిందే

### వాయిదాకు హైకోర్టు నిరాకరణ

### రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత

### పొత్తా.. పోరాటమా?

### సింగరేణి ఎన్నికలపై నేడు కాంగ్రెస్, సీపీఐ సమావేశం

సీకే న్యూస్ హైదరాబాద్ : సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు వాయిదా వేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. గతంలో ఆదేశించిన విధంగా ఈ నెల 27న యథావిధిగా ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేసింది. డిసెంబరు చివరి వారంలో హైకోర్టు పేర్కొన్న తేదీన కచ్చితంగా ఎన్నికలు నిర్వహిస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తుచేసింది. దాని ప్రకారం ఎన్నికలు నిర్వహించి తీరాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడినందున పరిపాలనాపరమైన ఇబ్బందుల దృష్ట్యా సింగరేణి ఎన్నికల నిర్వహణకు కొంత సమయం కావాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇంధన శాఖ కార్యదర్శి ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్ కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ తేరా

వివరాలు 2లో..



## సంక్షోభంలో ఉన్నా.. సాగుకు కరెంట్ ఇస్తాం

**డిస్కమ్‌లపై రుణ భారం 81,516 కోట్లు**
**పదేళ్లలో మొత్తం నష్టాలు రూ.50,275 కోట్లు**

### 2014లో 12,186 కోట్లు.. ప్రస్తుతం 62,461 కోట్లు

### యూనిట్‌కు రూ.20 వరకు పెట్టి కరెంటు కొన్నారు

### వ్యవసాయ రంగ అంచనాలపైనా వైఫల్యం

### డిస్కమ్‌లకు ప్రభుత్వ బకాయిలు రూ.43,770 కోట్లు

### విద్యుత్తు రంగం ఆర్థిక స్థితిపై సర్కారు శ్వేతపత్రం

సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణ డిస్కమ్‌లపై (టీఎసఎస్పీడీసీఎల్, టీఎసఎన్పీడీసీఎల్‌లపై) రూ.81,516 కోట్ల రుణభారం ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గడిచిన పదేళ్లలో రూ.50,275 కోట్ల నష్టాలను డిస్కమ్‌లు మూటగట్టుకున్నా యని తెలిపింది. రాష్ట్రం

వివరాలు 2లో..



## కొండను తవ్వినా ఎలుకనూ పట్టలేదు

### శ్వేతపత్రాలతో ప్రభుత్వమే బొక్కబోర్లా.. సమన్వయం లేక మంత్రుల తెల్లమొహం

### విద్యుత్తు పంపిణీ వ్యవస్థను 40వేల కోట్లతో బలోపేతం చేశాం: జగదీశ్‌రెడ్డి

### 2లక్షల రుణమాఫీ ఎప్పుడు చేస్తారు? నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారు?: కడియం

సీకే న్యూస్ హైదరాబాద్ :కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాలతో కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేక అసెంబ్లీలో బొక్కబోర్లా పడిందని బీఆర్ఎస్ నేత, విద్యుత్తు శాఖ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. విద్యుత్తు రంగమ్మీద ఏదో చూపించడానికి ప్రయత్నించి అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి విఫలమయ్యారని, సమన్వయం లేక మంత్రులు తెల్లమొహం వేశారని చెప్పారు. గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. శ్వేత పత్రంలోని అంశాలపైనే అసెంబ్లీలో తాము వాస్తవాలు చెప్పామని, దీనిపై అధికార పక్ష నేతలు బెదిరిస్తున్నారని తమను ఆరోపించారని చెప్పారు. గతంలో కాంగ్రెస్ హయాంలో సాగుకు మూడు గంటలు కూడా కరెంట్ ఇవ్వలేకపోయారని.. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారం ఉన్న రాష్ట్రాల్లోనూ ఆరు గంటలకు మించి విద్యుత్తు ఇవ్వడం

వివరాలు 2లో..

## కాంట్రాక్టర్ కేసీ పుల్లయ్య ఇళ్లు, కార్యాలయాలపై ఐటీ దాడులు




### హైదరాబాద్, ప్రొద్దుటూరులో ఏకకాలంలో దాడులు

### ప్రొద్దుటూరులో కూరగాయల మార్కెట్ పనులు చేపట్టిన పుల్లయ్య సంస్థ

### కాంట్రాక్ట్ పనులపై ఆరా

సీకే న్యూస్ హైదరాబాద్ : వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో ఓ కాంట్రాక్టర్‌కు చెందిన ఇళ్లు, కార్యాలయాలపై ఆదాయపన్నుశాఖ అధికారులు ఏకకాలంలో దాడులకు దిగారు. పొద్దుటూరులోని వైఎంఆర్ కాలనీకి చెందిన కేసీ పులయ్య కుమారుడు అనిల్ తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ పనులు చేస్తున్నారు. పొద్దుటూరులోని కూరగాయల మార్కెట్ పనులను కూడా కేసీ సంస్థే చేపట్టింది. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని పుల్లయ్య సంస్థతోపాటు పొద్దుటూరులోని ఆయన నివాసంలోనూ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఆయన చేస్తున్న కాంట్రాక్ట్ పనులపై ఆరా తీస్తున్నారు

## ఆర్మీ ట్రక్కులపై ఉగ్రవాదుల మెరుపుదాడి.. ఎదురుకాల్పుల్లో ముగ్గురు సైనికుల వీరమరణం

- జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో ఉగ్రవాదుల దుశ్చర్య
- ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్ చేపడుతుండగా రెండు ఆర్మీ ట్రక్కులపై దాడి చేసిన తీవ్రవాదులు
- ఇంటెలిజెన్సీ సమాచారంతో బుధవారం రాత్రి నుంచి ఆపరేషన్ చేపడుతున్న ఆర్మీ

సీకే న్యూస్ హైదరాబాద్ : జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో ఉగ్రవాదులు మరో దుశ్చర్యకు పాల్పడ్డారు. గురువారం సాయంత్రం 3.45 గంటల సమయంలో రాజౌరిలోని పూంచ్ ప్రాంతంలో ఉన్న డేరా కీ గలీ నుంచి వెళ్తున్న రెండు ఆర్మీ ట్రక్కులపై ఉగ్రవాదులు ఆకస్మిక దాడికి తెగబడ్డారు. దీంతో సైనికులు, ఆర్మీ మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు సైనికులు వీరమరణం పొందారు. మరో ముగ్గురు జవానులు తీవ్రంగా గాయపడ్డారని ఇండియన్ ఆర్మీ ప్రకటించింది. కాగా ఉగ్రవాదులు నక్కి ఉన్నారని ఇంటెలిజెన్సీ సమాచారం అందడంతో డీకేజీ (డేరా కీ గలీ)

వివరాలు 2లో..



## జూన్ 16తో ఏపీ అసెంబ్లీ గడువు ముగింపు

### కేంద్ర ఎన్నికల సంఘం

### మూడేళ్ల కంటే ఎక్కువ ఒకే చోట పనిచేస్తున్న అధికారులను తక్షణమే బదిలీ చేయాలని ఆదేశం

### సొంత జిల్లాల్లో పనిచేస్తున్న అధికారులనూ ట్రాన్స్‌ఫర్ చేయాలని రాష్ట్రాలకు సూచన

### 2024లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఏపీ, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశా రాష్ట్రాలకు కీలక ఆదేశాలు

సీకే న్యూస్ హైదరాబాద్ : వచ్చే ఏడాది 2024లో ఆంధ్రప్ర దేశ్ సహా అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న రాష్ట్రాలకు భారత ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల విధుల్లో పాల్గొననున్న అధికారుల బదిలీలపై కీలక సూచనలు చేసింది. సొంత జిల్లాల్లో పనిచేస్తున్న అధికారులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని ఆదేశించింది. ఒకే చోట

వివరాలు 2లో..



# సింగరేణి ఎన్నికలు 27నే యథావిధిగా నిర్వహించాల్సిందే

- మొదటి పేజి తరువాయి

రజనీకాంత్ రెడ్డి వాదనలు వినిపించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినందున పోలీసు శాఖలో బదిలీలు జరుగుతున్నాయని, సింగరేణి ఎన్నికలకు బందోబస్తు కల్పించాల్సి ఉన్నందున మరికొంత సమయం ఇవ్వాలని కోరారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం... అప్పటి ఏఏజీ డిసెంబరులో నిర్వహించే సింగరేణి ఎన్నికలకు అన్ని రకాలుగా సహకరిస్తామని హైకోర్టుకు అండర్‌టేకింగ్ ఇచ్చారని పేర్కొంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవని, ఎన్నికలు వాయిదా వేయడానికి తగిన కారణాలు ఏమీ కనిపించడం లేదని వ్యాఖ్యానించింది. హైకోర్టు ఆదేశాలతో ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై ఉన్న కార్మిక సంఘాలు ఊపిరి పీల్చుకున్నాయి. కాగా, సింగరేణి ఎన్నికలపై నాలుగేళ్లుగా వివాదం కొనసాగుతోంది. 2017లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘమైన టీబీజీకేఎస్ విజయం సాధించింది. రెండేళ్ల పాటు గుర్తింపు సంఘంగా కొనసాగేందుకు కేంద్ర లేబర్ కమిషనర్ డిక్లరేషన్ ఇచ్చారు. అయితే గుర్తింపు కాలపరిమితి అంతకుముందు నాలుగేళ్లు ఉందని, తమకు కూడా నాలుగేళ్లు ఇవ్వాలని టీబీజీకేఎస్ కోర్టుకు వెళ్లింది. ఆ వ్యాజ్యం కొనసాగుతుండగానే 2021 అక్టోబరులోనే నాలుగేళ్ల కాలపరిమితి ముగిసిపోయింది. కానీ కరోనా ప్రభావంతో 2022 వరకు ఎన్నికలు వాయిదా పడుతూ వచ్చాయి. ఏఐటీయూసీ హైకోర్టును ఆశ్రయించడంతో నవంబరులోపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. దీంతో అక్టోబరు 30న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలై నామినేషన్ల ప్రక్రియ కూడా ముగిసింది. ఆ తరువాత అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం, కొన్ని కార్మిక సంఘాలు అసెంబ్లీ ఎన్నికల తరువాత సింగరేణి ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టును ఆశ్రయించాయి. దీంతో డిసెంబరు 27వరకు వాయిదా వేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం కూడా సింగరేణి ఎన్నికలను మార్చికి వాయిదా వేయాలని వారం రోజుల క్రితం పిటిషన్ వేసింది. హైకోర్టు తాజా ఆదేశాలతో 27న ఎన్నికలు జరగనున్నాయి.

**పొత్తా.. పోరా?..నేడు కాంగ్రెస్, సీపీఐ భేటీ**

జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో మిత్రపక్షాలుగా ఉన్న కాంగ్రెస్, సీపీఐ.. 27న జరిగే సింగరేణి ఎన్నికల్లో అవగాహనకు రావాలా.. లేక ఎవరికి వారుగా పోటీ చేయాలా అన్నది తేల్చుకోలేకపోతున్నాయి. కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ, సీపీఐ అనుబంధ ఏఐటీయూసీ మాత్రం ఎవరికి వారుగా పోటీ చేసేందుకే మొగ్గు చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సింగరేణి బెల్టులోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఆ పార్టీ నాయకులు భేటీ అవుతున్నారు. రెండు పార్టీలూ ఒక అవగాహనకు రావాలంటే.. ఒక సంఘం పోటీ నుంచి తప్పుకుని మద్దతు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ చిక్కుముడిని ఎలా విప్పుతారన్నది చర్చనీయాంశంగా మారింది.

# సంక్షోభంలో ఉన్నా.. సాగుకు కరెంట్ ఇస్తాం

- మొదటి పేజి తరువాయి

ఏర్పడే నాటికిరూ.12,186 కోట్లుగా ఉన్న నష్టాలకు అదనంగా పదేళ్ల వ్యవధిలో రూ.50,275 కోట్ల నష్టాలు వచ్చాయని, దీంతో ప్రస్తుతం మొత్తం నష్టాలు రూ.62,461 కోట్లకు చేరుకున్నాయని పేర్కొంది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ విద్యుత్ సంస్థలపై గురువారం శ్వేతపత్రం విడుదల చేశారు. కరెంటు సంస్థలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని, అయినప్పటికీ సవాళ్లను అధిగమించి, పారదర్శక విధానాలను అనుసరించి, వ్యవసాయంతో పాటు అన్ని రంగాలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాగా, విద్యుత్ కొనుగోళ్ల గురించి శ్వేతపత్రంలో వివరంగా పేర్కొన్నారు. పదేళ్లలో 78,970 మిలియన్ యూనిట్ల కరెంటును కొనుగోలు చేశారు. స్వల్పకాలిక విద్యుత్ అవసరాల కోసం రూ.39,722 కోట్లు వ్యయం చేశారు. కనిష్ఠంగా యూనిట్‌కు రూ.5.86, గరిష్ఠంగా రూ.20 వెచ్చించారు. కాగా, వ్యవసాయ రంగానికి కచ్చితంగా ఏ మేరకు విద్యుత్ అవసరమో అంచనా వేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని శ్వేతపత్రం వెల్లడించింది. దీనివల్ల ఆ రంగానికి సరఫరా చేసిన కరెంటులో రూ.18,725 కోట్ల విలువైన కరెంటును రెగ్యులేటరీ కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని, ఆ మేరకు డిస్కమ్‌లకు సబ్సిడీ చెల్లింపు జరగలేదని తెలిపింది. ఛత్తీసగఢ్ నుంచి కరెంట్ కారిడార్ వినియోగం కోసం రూ.723.923 కోట్ల చెల్లింపులు చేయగా.. కారిడార్‌ను వినియోగించనప్పటికీ పీజీసీఐఎల్‌కు 2017 మే నుంచి 2020 అక్టోబరు దాకా రూ.638.501 కోట్ల చెల్లింపులు జరిపారని వెల్లడించింది. ఛత్తీసగఢ్ నుంచి కొనుగోలు చేస్తున్న కరెంటుకు చెల్లింపులు చేయకపోవడంతో 2022 ఏప్రిల్ నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని పేర్కొంది.

**యాదాద్రి ఒక మెగావాట్‌కు రూ.8.64 కోట్లు**

4000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టును 2015లో ప్రతిపాదించిన సమయంలో నిర్మాణవ్యయం రూ.25,099 కోట్లుగా, ఒక మెగావాట్‌కు రూ.6.27 కోట్ల చొప్పున ప్రతిపాదించగా... ప్రస్తుతం నిర్మాణ అంచనా వ్యయం రూ.34543 కోట్లకు చేరి... ఒక్క మెగావాట్ వ్యయం రూ.8.64 కోట్లకు చేరిందని ప్రభుత్వం ప్రకటించింది. అదే సమయంలో రామగుండంలోని ఎన్‌టీపీసీ తొలిదశలో ఒక మెగావాట్‌కు రూ.7.63 కోట్లు మాత్రమేనని, కానీ బొగ్గును రైలు మార్గంలో తరలించి కరెంటు ఉత్పత్తి చేయడం వల్ల ఏటా రూ.803 కోట్లు అదనంగా ఖర్చుకానుందని ప్రభుత్వం తెలిపింది. కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీతో కట్టిన భద్రాదిలోని 1080 మెగావాట్ల పవర్ ప్రాజెక్టును, మెగావాట్‌ను రూ.6.75 కోట్లతో ప్రతిపాదించి... ఏడేళ్లకాలంలో పూర్తిచేయడంతో ఒక మెగావాట్ రూ.9.74 కోట్లకు చేరిందని, అదే 48 నెలల్లో పూర్తిచేసిన కేటీపీఎస్ ఏడో దశ (800 మెగావాట్లు)లో ఒక మెగావాట్‌కు రూ.8.01 కోట్లు ఖర్చయ్యిందని తెలిపింది. తెలంగాణ ఏర్పడే నాటికీ తెలంగాణ జెన్‌కో సామర్థ్యం 4365.26 మెగావాట్లు కాగా... ప్రస్తుతం 6485.26 మెగావాట్లు. రాష్ట్ర ఆవిర్భావ సమయానికి 7778 మెగావాట్ల విద్యుత్ కొనుగోళ్లకు ఒప్పందాలు చేసుకోగా... ప్రస్తుతం 19,475 మెగావాట్ల ఒప్పందాలు ఉన్నాయని శ్వేతపత్రంలో ప్రభుత్వం వెల్లడించింది.

**తలసరిలో 10వ స్థానం**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 2014లో తలసరి విద్యుత్ వినియోగంలో 1,356 యూనిట్లతో దేశంలో 13వ స్థానంలో ఉండగా... 2021-22 నాటికి 2126 యూనిట్లతో 10వ స్థానంలో తెలంగాణ నిలిచింది. 2014-15లో దేశ తలసరి వినియోగం 1010 యూనిట్లు కాగా.. 2021-22లో 1255 యూనిట్లు.

**ట్రూ అప్ ఛార్జీలనూ చెల్లించలేదు**

డిస్కమ్‌లకు ప్రభుత్వం చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలు మొత్తం రూ.43,770 కోట్లని శ్వేతపత్రం వెల్లడించింది. దీంట్లో ఎత్తిపోతల పథకాలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలు కలిపి ఈ ఏడాది అక్టోబరు 31వ తేదీ నాటికీ చెల్లించాల్సిన బకాయిలు రూ.28,842.72 కోట్లు. ట్రూ అప్ ఛార్జీల బకాయిలు రూ.12,550 కోట్లు. 2016-17 నుంచి 2022-23 వరకు అంచనా వేసిన విద్యుత్ వ్యయం కన్నా అదనంగా అయిన వాస్తవిక వ్యయం (ట్రూ-అప్ ఛార్జీలు) రూ.12,550 కోట్లు కాగా... ఆ మొత్తాన్ని తామే చెల్లిస్తామని గత ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, చెల్లింపులు చేయలేదు. ఆ విధంగా ఆ బకాయిలు పేరుకుపోయాయి. ఇంధన సర్దుబాటు ఛార్జీల రూపంలో రూ.2,378 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఇవన్నీ కలిపితే మొత్తం బకాయిలు రూ.43,770 కోట్లు. మరోవైపు, డిస్కమ్‌లు వివిధ జనరేటర్ల నుంచి కరెంట్ కొనుగోళ్ల కోసం వివిధ సంస్థలు/బ్యాంకుల నుంచి రూ.30,406 కోట్ల మేర రుణాలు తీసుకున్నాయని, విద్యుత్ కొనుగోళ్ల రూపంలో సింగరేణికి రూ.19,431 కోట్ల మొత్తం డిస్కమ్‌లు చెల్లించాల్సి ఉందని శ్వేతపత్రం వెల్లడించింది.

# యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం పనుల్లో రూ.10 వేల కోట్లు తిన్నారు!

- మొదటి పేజి తరువాయి

శ్వేతపత్రం విడుదలచేయటం ద్వారా... ప్రభుత్వం వాస్తవాలను వివరించే ప్రయత్నం చేసింది. ప్రతిపక్షాలు వారు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఎదురుదాడి చేశామని అనుకుంటున్నారు. ఆ ఎదురుదాడి రాష్ట్రానికి ఎంత నష్టం తెచ్చిపెడుతుందో ఇప్పటికీ అర్థం చేసుకోలేదు. వారిలో మార్పు రావటంలేదు. గత ప్రభుత్వం ఏనాడూ వాస్తవాలను సభ ముందు పెట్టడానికి గానీ, చర్చించటానికి ముందుకురాలేదు. అందుకే తెలంగాణ ఏర్పాటుకు ముందున్న పరిస్థితి, గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో తీసుకున్న నిర్ణయాలు, వాటి దుష్ఫలితాలను సభ ముందు పెట్టినం" అని రేవంత్ వివరించారు.

**టెండర్లు లేకుండానే..**

రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్ సరిపోవట్లేదని.. అత్యవసరం పేరిట.. టెండర్లు లేకుండానే ఛత్తీస్‌గడ్‌కు చెందిన సంస్థతో తెలంగాణకు సంబంధించిన డిస్కమ్‌లు 2014 నవంబరు 3న ఒప్పందం చేసుకున్నాయని సీఎం రేవంత్ గుర్తుచేశారు. ఈ ఒప్పందాలతో వేల కోట్ల రూపాయల భారం పడబోతున్నదని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని హెచ్చరించామని.. కానీ, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మార్షల్స్‌ను పెట్టి తమను బయటికి గెంటేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ జేఏసీ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడైన ఓ అధికారి కూడా ఈ ఒప్పందం వల్ల నష్టం జరుగుతుందని చెప్పినందుకు.. ఆయన్ను డిమోట్ చేసి, కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆగ్రహం వెలిబుచ్చారు. ఆర్ఈసీ ముందు ఆ అధికారి వినిపించిన వాదనను పక్కనబెట్టి ఛత్తీసగడ్‌తో వెయ్యి మెగావాట్ల కొనుగోలుకు ఒప్పందం చేసుకున్నారని.. విద్యుత్‌ను వినియోగించుకున్నా, లేకపోయినా, రవాణా చేయటానికి కారిడార్‌తోపాటు శాశ్వత ఒప్పందం చేసుకోవటంతో రాష్ట్రంపై రూ.1,362.42 కోట్ల భారం పడిందని సభకు వివరించారు. తక్కువ ధరకు విద్యుత్ ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నా ఎక్కువ ధరకు కొనుగోలు చేశారని మండిపడ్డారు. ఈ ఒప్పందంపై వాస్తవాలను బయటకు తీయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

**వాళ్లకు లాభం.. మనకు నష్టం..**

కాలం చెల్లిన టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్రాజెక్టును నిర్మించడం ద్వారా గత ప్రభుత్వం తెలంగాణను నిండా ముంచిందని రేవంత్ ధ్వజమెత్తారు. "ఇండియా బుల్స్ అనే కంపెనీ గుజరాత్‌లో సబ్‌క్రిటికల్ టెక్నాలజీతో 1,080 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టును నిర్మించుకోవాలని భావించి, బీహెచ్ఈఎల్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. కానీ 2013 తర్వాత సూపర్ క్రిటికల్ టెక్నాలజీతోనే ప్రాజెక్టులు కట్టుకోవాలని కేంద్రం నిబంధన విధించడంతో ఆ కంపెనీ మూతపడే పరిస్థితి వచ్చింది. దీంతో తమ డబ్బును తిరిగి ఇవ్వాలని బీహెచ్ఈఎల్‌ను అడిగితే ఆ సంస్థ నిరాకరించింది. 'మీరు ఇప్పటికే కొనుగోలు ఒప్పందం చేసుకున్నారు. డబ్బులు చెల్లించారు. ఆ సొమ్ము తిరిగి ఇవ్వటానికి కుదరదు. ఎవరైనా తలమాసినోడు... దీన్ని కొనుక్కునేటోడు దొరికితే వాడిని తీసుకొచ్చి మాకు అప్పజెప్పండి. ఆ తలమాసినోడి దగ్గర మా డబ్బులు తీసుకొని మీకు డబ్బులు వెనక్కి ఇస్తాం' అని బీహెచ్ఈఎల్ అనగానే.. తెలంగాణ ప్రభుత్వం పోయి.. 'నేనున్నా... వాళ్లను వీళ్లను ఎందుకు వెతుకుతున్నారు?' అంటూ కాలంచెల్లిన సబ్‌క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించిన ప్రైవేటు ప్రాజెక్టును కొనుగోలుచేసింది" అని రేవంత్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దీంతో ప్రైవేటు కంపెనీకి బదులు తెలంగాణ ప్రజలు నిండా మునిగే పరిస్థితి వచ్చిందన్నారు. "భద్రాద్రి పవర్ ప్రాజెక్టుపై రూ.10 వేల కోట్లు పెట్టి తెలంగాణను నిండా ముంచిన్రు. వేల కోట్ల దోపిడీ ఎలా జరిగిందో జ్యుడీషియల్ విచారణలో బయటకు వస్తుంది" అని వ్యాఖ్యానించారు. అలాగే.. యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు ఓపెన్ టెండర్, గ్లోబల్ టెండర్ పిలవకుండా బీహెచ్ఈఎల్‌కు ఎలా అప్పగించారు? అని నిలదీశారు. గత ప్రభుత్వం విద్యుత్ రంగంలో సాధించింది గుండు సున్నా అని విమర్శించారు. కొత్తప్రాజెక్టులు నిర్మించలేదని, భద్రాద్రికి కాలం చెల్లిందని, యాదాద్రిలో ఒక మెగావాట్ కూడా ఉత్పత్తి చేయలేదని.. రూ.35 వేల కోట్లు ఖర్చుపెట్టినా లాభంలేదని ధ్వజమెత్తారు. పదేళ్లలో ఏమీ చేయనందుకు జగదీశ్‌రెడ్డి నల్లగొండ జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. గత ప్రభుత్వం సాగుకు 24 గంటల విద్యుత్ ఇవ్వలేదనే విషయాన్ని మంత్రి కోమట్‌రెడ్డి వెంకట్‌రెడ్డి సబ్‌స్టేషన్ లాగ్ బుక్కులు చూపించి తేటతెల్లం చేశారని, ఈ అంశంపై నిజనిర్ధారణకు అఖిలపక్షంతో కమిటీ ఏర్పాటుకు సిద్ధమని రేవంత్ ప్రకటించారు.

## జూన్ 16తో ఏపీ అసెంబ్లీ గడువు ముగింపు

- మొదటి పేజి తరువాయి

మూడేళ్ల కంటే ఎక్కువ కాలం పనిచేస్తున్న అధికారులను తక్షణమే బదిలీచేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. పోలీసులు సహా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు అందరికీ ఈ నియమాలు వర్తిస్తాయని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. కాగా 2024లో ఆంధ్రప్రదేశ్‌తోపాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశా రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ గడువు జూన్ 16తో ముగియనుందని ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రస్తావించింది.

## ఆర్మీ ట్రక్కులపై ఉగ్రవాదుల మెరుపుదాడి.. ఎదురుకాల్పుల్లో ముగ్గురు సైనికుల వీరమరణం

- మొదటి పేజి తరువాయి

ప్రాంతంలో బుధవారం రాత్రి నుంచి భారత సైన్యం ఆపరేషన్ చేపడుతోంది. గురువారం సాయంత్రం నుంచి ఉగ్రవాదులు, సైన్యం మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయని, ఎన్‌కౌంటర్‌లో పురోగతి ఉందని ఆర్మీ ప్రతినిధి వెల్లడించారు.

రాజౌరీ ప్రాంతంలో రెండేళ్లలోనే 35 మంది సైనికుల కన్నుమూత

జమ్మూకశ్మీర్‌లోని రాజౌరి ప్రాంతంలో ఉగ్రదాడులు ఎక్కువయ్యాయి. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతం ఉగ్రవాదులకు నిలయంగా మారింది. 2003 నుంచి 2021 వరకు ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో గత రెండేళ్ల వ్యవధిలో ఉగ్రవాద కార్యకలాపాలు బాగా పెరిగిపోయాయి. అందుకే ఈ ప్రాంతంలో సైన్యం పెద్దఎత్తున ఉగ్రవాద నిరోధక ఆపరేషన్లు చేపడుతోంది. అయితే ఈ ఆపరేషన్‌లలో పాల్గొంటున్న సైనికులు పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. గత రెండేళ్ల వ్యవధిలో ఏకంగా 35 మంది కన్నుమూశారని ఆర్మీ వర్గాలు చెబుతున్నాయి. రాజౌరీలోని కలాకోట్‌లో గత నెలలో చేపట్టిన యాంటి టెర్రరిస్ట్ ఆపరేషన్‌లో ఇద్దరు కెప్టెన్లు సహా ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో రాజౌరీ-పూంచ్ ప్రాంతంలో జరిగిన జంట దాడుల్లో 10 మంది సైనికులు చనిపోయిన విషయం తెలిసిందే.

## కొండను తవ్వినా ఎలుకనూ పట్టలేదు

- మొదటి పేజి తరువాయి

లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్తు పంపిణీ వ్యవస్థను 40 వేలకోట్లతో బలోపేతం చేశామని, తెచ్చిన అప్పుల్లో సగం తీర్చేశామని చెప్పారు. జెన్‌కో ప్రాజెక్టులను ప్రభుత్వ సంస్థలకే అప్పగించామని, ప్రైవేట్ వాళ్లకు ఇచ్చి దోచుకోలేదన్నారు. నార్త్ సౌత్ గ్రిడ్ పూర్తిలో కేసీఆర్ కృషి ఎంతో ఉందని, కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు ఈ గ్రిడ్‌కు సహకరించలేదని చెప్పారు. వ్యవసాయ బోర్లకు మోటార్లు బిగించొద్దనే తమ డిమాండ్‌పై ప్రభుత్వం స్పందించలేదని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును ఎపుడు ప్రారంభిస్తారో ఇప్పటికీ చెప్పలేదని విమర్శించారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు. నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ సభలో ప్రియాంక గాంధీ ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.4వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారని.. కాంగ్రెస్ మేనిఫేస్టోలోనూ ఈ హామీని పొందుపర్చారని చెప్పారు. అయితే తామెక్కడా నిరుద్యోగ భృతిపై హామీ ఇవ్వలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెబుతున్నారని విమర్శించారు. రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ డిసెంబరు 9నే చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, దీనిపై ప్రభుత్వం నుంచి ఉలుకు పలుకూ లేదని విమర్శించారు. ధాన్యం మద్దతు ధరకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పటిదాకా కొనుగోలు ప్రక్రియనే ప్రారంభించలేదని విమర్శించారు.

## రైల్లో ఎదురుపడ్డ బాలుడికి లాప్‌టాప్ గిఫ్ట్ ఇచ్చిన కేంద్ర మంత్రి

రైల్లో మంత్రికి రాజీవ్ చంద్రశేఖర్‌కు తారసపడ్డ కేరళ చిన్నారి

తాను రూపొందించిన వీడియోలో మంత్రికి చూపించిన బాలుడు

చిన్నారికి ఓ కొత్త లాప్‌టాప్ బహుమతిగా ఇస్తానన్న మంత్రి

ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటు గురువారం బాలుడికి బహుమతి అందజేత

కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఓ బాలుడికి సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ చిన్నారికి ఓ లాప్‌టాప్ గిఫ్ట్‌గా ఇచ్చి ఆశ్చర్యపరిచారు. "త్రిస్సూర్ నుంచి కోజీకోడ్‌కు వెళుతుండగా రైల్లో తొమ్మిదేళ్ల బాలుడు శ్రీరామ్ తారసపడ్డాడు. తాను రూపొందించిన పలు సృజనాత్మక వీడియోలను నాకు సంబరపడుతూ చూపించాడు. అప్పుడు నేను అతడికి కొత్త లాప్‌టాప్ బహుమతిగా ఇస్తానని మాటిచ్చా. ఈ రోజు కాస్తంత ముందుగానే న్యూయిర్ బహుమతి కింది అతడికి కొత్త లాప్‌టాప్ ఇచ్చా" అని మంత్రి పేర్కొన్నారు. బాలుడికి అతడి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి చిన్నారి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

# మోడీని గద్దె దించాలి

● సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.



సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. భారతదేశ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ దేశ సార్వభౌమత్వాన్ని నాశనం చేస్తూ పార్లమెంట్లో ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేసి తమకు కావలసిన కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే చట్టాలు తీసుకొస్తున్న నరేంద్ర మోడీని గద్దె దించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ వ్యక్తం చేశారు . భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రశ్నించిన వారిని సస్పెండ్ చేస్తూ పార్లమెంట్లో తమకు నచ్చిన విధంగా బిల్లులు పాస్ చేసుకుంటున్నా మోడీ వలన ఈ దేశానికి పెను ప్రమాదం ఉందని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోడీని గద్దె దించి ఈ దేశ సార్వౌభేమత్యన్ని ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్క పౌరులపై ఉందని దాన్ని ప్రతి ఒక్కరు గమనించి కులాలకు అతీతంగా మతాలకతీతంగా పార్టీలకతీతంగా రాబోయే ఎన్నికల్లో మోడీని గద్దించడమే లక్ష్యంగా పనిచేయాలని దండు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ప్రభాకర్ యాకూబ్ లాల్ మహమ్మద్ హమీద్ రాజు తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు ఉచిత ప్రయాణాన్ని హేతుబద్ధంగా నిర్ణయించాలి.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 21. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత ప్రయాణాన్ని హెతుబద్దంగా సవరించాలి అని తెలియజేస్తూ ధర్మ సమాజ్ పార్టీ - వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల %వీ=హా% కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎర్ర రాకేష్ లి మాట్లాడుతూ లిడిసెంబర్ 9న తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు. కానీ ఉచిత ప్రయాణంలో చాలా అనర్ధాలు, నష్టాలు ఉన్నాయని అందుకని హేతుబద్ధంగా ఈ ఉచిత ప్రయాణాన్ని సవరించాలని తెలియ జేస్తూ... 1.ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలని తెలియజేశారు. దీనివల్ల ధనవంతులైన మహిళల ఉచిత ప్రయాణాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. లి 2. నెలకు రూ.లక్ష సంపాదించే మహిళా ఉద్యోగస్తుల ఉచిత ప్రయాణాన్ని నియంత్రించవచ్చని సూచించారు. అదే ఆర్టీసీ బస్సులలో తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదలైన ఇంటిని పోషించే పురుషులకు కూడా ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు. లి 3.ఆర్టీసీ బస్సులలో ఈ ఉచిత ప్రయాణం ప్రభావం ఆటో కార్మికులపై పడుతుందని, తద్వారా ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. నష్టాన్ని భరించడానికి ఆటోనడిపే కార్మికులందరికీ నెలకు రూ.3000 చొప్పున ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. లి మహాలక్ష్మి ఉచిత ప్రయాణాన్ని ఈ విధంగా సంస్కరించి, సవరించి అన్ని వర్గాలకు మేలు చేకూర్చే పథకంగా సరిచెయ్యాలని ధర్మ సమాజ్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. లిఈ కార్యక్రమంలో జిల్లా నాయకులూ శివ స్వామి మండల నాయకులు కిరణ్, రవి, వెంకటేష్, భాను తదితరులు పాల్గొన్నారు

# పురుషోత్తపట్నంలో ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 21, ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి సూచనల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం, పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీ లో, వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా, భారీ కేకును కట్ చేసి పురుషోత్తపట్నం, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఘనంగా సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 కి ముందు తాను చేసిన 3648 కిలో మీటర్ల పాదయాత్ర లో ప్రజల కష్టాలను చూసి నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని తెలిపారు, అంతేకాకుండా మేని ఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను కూడా ప్రజల కోసం తీసుకురావడం జరిగిందని తెలిపారు, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలను నిర్మించి విజయవంతంగా నడుస్తున్న నేపథ్యంలో, ఇతర రాష్ట్రాల వాళ్లు కూడా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని ఈ గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలను తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పి తెలిపారు, అన్నా అంటే నేనున్నా అంటూ మా వెన్ను అంటే ఉండి మమ్మల్ని ప్రోత్సహించే, మా ఆశాజ్యోతి మా జగనన్న అని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి, దామెర్ల రేవతి, అన్నెం జయచంద్రారెడ్డి, భోగాల వీరారెడ్డి, కుందూరు రామిరెడ్డి, బైరెడ్డి నరేందర్ రెడ్డి, సింగిరెడ్డి గోపిరెడ్డి, ప్రగల్ల రమేష్, సా రెడ్డి పెద్ద శ్రీనివాస్ రెడ్డి, దామెర్ల దుర్గయ్య, భోగాల చెన్నారెడ్డి, వాసిరెడ్డి సుబ్బమ్మ, వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# సింగరేణి ఆధ్వర్యంలో మహిళలకు క్రీడా పోటీలు...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 21, బుధవారం సిఈఆర్ క్లబ్ నందు సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మహిళలకు మరియు సేవ సభ్యులకు ఆటల పోటీలు నిర్వహించారు.
ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఓ టు జిఎం వీసం కృష్ణయ్య మాట్లాడుతూ... మహిళలలో అంతర్గతంగా ఎంతో శక్తి దాగి ఉంటుంది. కాబట్టి మహిళలు ఒకవైపు తమ హక్కులకై పోరాడుతూనే మరోవైపు అన్నీ రంగాల్లో రాణించాలి. మహిళలను ఆయా రంగాల్లో ప్రోత్సహించడం సామాజిక భాద్యత కాబట్టి సింగరేణి యాజమాన్యం మహిళలు స్వావలంబన సాదించడానికి ఉచితంగా అనేక రకాల వృత్తి శిక్షణలు ఇస్తూ వారు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం కలిపిస్తుంది, అలాగే మహిళల ప్రతిభాపాటవాలను వెలికితీయడానికి మహిళా దినోత్సవం మరియు సింగరేణి దినోత్సవానికి మహిళా క్రీడా పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహించారు. అందులో భాగంగా సింగరేణి దినోత్సవం 2023 సందర్భంగా సింగరేణి కుటుంబాల మహిలలతో పాటు పరిసర ప్రాంత మహిళలకు టగ్ ఆఫ్ వార్, బాల్ త్రో, బాంట్ ఇన్ ధ సిటీ పోటీలు మరియు బాల బాలికలకు రన్నింగ్ రేస్ ఆటల పోటీలను నిర్వహించారు.
మహిళలు, యువతులు, బాల బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఎస్ఓ టు జీఎం వీసం కృష్ణయ్య బహుమతులు ప్రధానం చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు..... సీనియర్ పర్సన్నల్ అధికారులు సింగు శ్రీనివాస్ రామేశ్వర్ రావు , డి నరేశ్ , సేవ సెక్రెటరీ షకీరా, స్పోర్ట్స్ సూపర్వైసర్ జాన్ వెస్లీ, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్, టి శ్రీనివాస్, రామ్ లాల్, వి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం పట్టణంలో ఆధార్ సెంటర్లు పెంచాలి.

● ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ మెమోరాండం సమర్పణ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 21, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ పరసా రాంబాబుకి కలిసి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చల్లగుళ్ళ నాగేశ్వరరావు మరియు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ ల ఆధ్వర్యంలో భద్రాచల పట్టణంలో సీనియర్ సిటిజన్స్ కు మరియు ప్రభుత్వ పెన్షనర్లకు ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకొనుటకు భద్రాచలంలో రెండు సెంటర్లు మాత్రమే నడపబడుచున్నవి 1 హెడ్ పోస్ట్ ఆఫీస్ మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వద్ద మాత్రమే నిర్వహించ బడుతున్నందున అనేక ఇబ్బందులు పడుతున్నందున భద్రాచల పట్టణంలో ఇంకను చాలామంది ఆధార కార్డులను అప్డేట్ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది కావున ప్రభుత్వం వారు దయతో ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని మరిన్ని ఆధార సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ కి మెమోరాండం సమర్పించనైనది దీనికి జాయింట్ కలెక్టర్ గారు మాట్లాడుతూ ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడాని కి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చల్లగుళ్ళ నాగేశ్వరరావు. డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి. గౌరవ అధ్యక్షులు వై మంగయ్య. సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ. మరియు నాయకులు సుబ్బయ్య చౌదరి. ఎస్ రాజబాబు జి మురళీకృష్ణ. టీ శివప్రసాద్ . రాజలింగం. మాదిరెడ్డి రామ్మోహనరావు. సుధాకర్ రెడ్డి. బి రాజు. ఎం కిషన్ రావు. కన్నయ్య లాల్ తదితరులు పాల్గొన్నారు.

# 27వ జాతీయ యువజనోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక.....





సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 21:యాదాద్రి భువనగిరి జిల్లా
జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక-2024,27వ జాతీయ యువజనోత్సవాల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక 21-12-2023వ తేదీన భువనగిరి ఖిల్లా,భువనగిరి నందు ఉదయం 10 :00 గంటలకు ముఖ్య అతిథులుగా హజరైన స్థానిక ACP-శ్రీ వెంకట్ రెడ్డి, MPP-నరాల నిర్మల గారు , ZPTC-బీరు మల్లయ్య ,వార్డు కౌన్సిలర్ లక్ష్మీ మరియు జిల్లా యువజన & క్రీడల శాఖ అధికారికె. ధనుంజనేయులు గార్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించడం జరిగినది. అనంతరం ఇట్టి కార్యక్రమమును ఉద్దేశించి ACP-శ్రీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థిని విద్యార్థులు మరియు యువత చదువుతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమములలో పాల్గొనడం ద్వారా మానసిక మరియు శారీరక ఉల్లాసం కలిగి వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందని తెలిపినారు. అదేవిధంగా జిల్లా యువజన & క్రీడల శాఖ అధికారి కె. ధనుంజనేయులు మాట్లాడుతూ..కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమముల ద్వారా యువతీ యువకుల్లో దాగివున్న సాంస్కృతిక కళా నైపుణ్యాలను వెలికితీసి, ఇక్కడ నిర్వహించిన వివిధ సాంస్కృతిక పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన వారిని రాష్ట్ర స్థాయి లో పాల్గొనుటకు పంపించబడును అని తెలిపినారు. రాష్ట్ర స్థాయిల్లో ఉత్తమ ప్రదర్శన చేసి అక్కడ ఎంపిక కాబడిన ఉత్తమ కళాకారులు జనవరి 12నుండి 16వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటారని తెలియజేసినారు. జిల్లా స్థాయిలో న్యాయ నిర్ణేతలుగా డ్యాన్స్ మాస్టర్స్ - భరత్, రమేశ్ రాజ్, శ్రీనివాస్ ,యం.డి. జైనులుద్దీన్, యన్.కృష్ణ, వినోద్ గార్ల ఆధ్వర్యంలో విజేతలను ఎంపిక చేయడం జరిగినది.

**సామూహిక ప్రదర్శనలు:**

1.జానపద నృత్యము: (%ఖీశీశ్రీని ఖుఅఎవ +తీశీబజూ%): మొదటి విజేత : క్యాండర్ గ్రూప్ (కొయ్యలగూడెం) ద్వీతీయ విజేత :స్పందన డ్యాన్స్ గ్రూప్ (జనగాం -నారాయణపూర్ ), తృతీయ విజేత :జాస్మిన్ డ్యాన్స్ గ్రూప్ (భువనగిరి)
2.జానపద నృత్యము: (%ఖీశీశ్రీని ఖుఅఎవ రాశీశ్రీశీ%): మొదటి విజేత :%ు%.చైతన్య (భువనగిరి) ద్వీతీయ విజేత : %దీ%.సౌమ్యశ్రీ (భువనగిరి) తృతీయ విజేత :%=%.శ్రీజ
3 .జానపద గేయాలు: (%ఖీశీశ్రీని రాశీఅస్త్ర రాశీశ్రీశీ% ): మొదటి విజేత :జె. చందన (జనగాం -నారాయణపూర్) ద్వీతీయ విజేత : సి. హెచ్. వర్షిణి (జానకిపురం - అడ్డగుడూర్ )

వ్యక్తిగత ప్రదర్శనలు:

4.వ్యాస రచన పోటీ: (%హ్శీతీఎ ఔతీఖ్అఅస్త్ర):
%హిందీ :మొదటి విజేత :మహేశ్వరి . ద్వీతీయ విజేత :యం.డి. సానియా
ఇంగ్లీష్ : మొదటి విజేత :పి. అంజలి, ద్వీతీయ విజేత :బి. బిందు
5. పోస్టర్ మేకింగ్:( %ఖుఅత్అఅస్త్ర%): మొదటి విజేత :యన్. లావణ్య, ద్వీతీయ విజేత: పి. అంజలి. తృతీయ విజేత: టి.అమూల్య.
6. వకృత్వ పోటీ ( %ణవఎశ్రీఖుఎ్అశీఅ%) : మొదటి విజేత :బి. బిందు

ఇట్టి కార్యక్రమములో సుమారు 250 మంది కళా ఔత్సాహిలు,యువజన సంఘాల అధ్యక్షులుకరుణ్ మరియు కార్యాలయ సిబ్బంది మురళి ,జయ రాజశేఖర్,బి.రేణుక, కైసర్ , శ్రీనివాస్ , రేణుక ,సైదులు తదితరులు పాల్గొన్నారు.



# లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 21, భారతదేశానికి చెందిన అపర గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల నందు ఒకరోజు ముందుగానే గణిత శాస్త్ర వేడుకలు నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి శ్రీనివాస వరప్రసాద్ మరియు మాగంటి రమేష్ బాబు ప్రారంభించారు. తర్వాత మాగంటి శ్రీనివాస వరప్రసాద్ మరియు రమేష్ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, రామానుజన్ గణితంలో సాధించిన విజయాలను గణిత శాస్త్ర అభివృద్ధి కై చేసిన కృషిని వివరించారు. కావున కఠోర తపస్సుతో మనిషి అనుకున్నది సాధించగలడని దానికి శ్రీనివాస రామానుజన్ నిదర్శనమని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసినటువంటి పాలిగన్స్ నమూనాలు, పైథాగరస్ సిద్ధాంతం, ప్రాబబిలిటీ, స్టాటిస్టిక్స్, వాస్తవ సంఖ్యలు, వైశాల్యము మరియు చుట్టుకొలత, త్రికోణమితి, సంభావ్యత, మొదలైన అంశాలపై ప్రాజెక్టులు ప్రదర్శించినారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్స్ మాగంటి శారద, మాగంటి సాయి సూర్య, ఉపాధ్యాయ బృందము, విద్యార్థినీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.ద

# పెద్దమ్మగుడిలో హుండీ ఆదాయం లెక్కింపు.

● 86 రోజులకు రూ. 26.72 లక్షల ఆదాయం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 21,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో భక్తులు వేసిన మొక్కులు, కానుకలు గల హుండీలను ఈ రోజు విప్పి లెక్కించగా తేది: 25 సెప్టెంబర్ -2023 నుండి 19 డిసెంబర్ -2023 వరకు 86 రోజులకు గాను మొత్తం రూ.26,72,768/- వచ్చినవి. అదేవిధముగా హుండీల లోని మిశ్రమ బంగారము 430 గ్రా? 500 మిఎఎ గ్రా మరియు వెండి 5 కిలోల 15 గ్రా? రాబడినవి. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీ కుమారి, కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి. భేలి సింగ్ పర్య వేక్షణలో నిర్వహించనైనది. ఇట్టి లెక్కింపులో కరూర్ వైశ్య బ్యాంక్ మేనేజర్, స్టాఫ్, రూరల్ పోలీసే స్టేషన్కు చెందిన పోలీసు సిబ్బంది, దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు మహిపతి రామలింగం, సభ్యులు చింతా నాగరాజు, గంధం వెంగళరావు, కిలారు నాగమల్లేశ్వరరావు , కాటారపు లక్ష్మీ నారాయణ , ఎస్ విఆర్ కె. ఆచార్యులు , వివిధ సేవా సంస్థల వారు మొత్తం 70 మంది మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి....






- ప్రజల ఆరోగ్యం పట్ల క్షేత్రస్థాయిలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి...
- కలెక్టర్ హనుమంతు కే. జండగే

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 21 :**కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజల ఆరోగ్యం పట్ల క్షేత్రస్థాయిలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే వైద్యాధికారులకు సూచించారు.గురువారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులు, హెల్త్ సూపర్వైజర్లు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్,మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు నిర్వహించిన కీటకజనిత వ్యాధుల నివారణ శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ....క్షేత్రస్థాయిలో ప్రజల ఆరోగ్య సంరక్షణ పట్ల, కీటక జనిత వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.మలేరియా కేసులు గుర్తించినప్పుడు ఫీవర్ సర్వే నిర్వహించాలని, కేసుకు సంబంధించి దగ్గర ఉన్న కుటుంబ సభ్యుల రక్తం నమూనాలు సేకరించాలని, చుట్టుపక్కల ఇళ్లలో కూడా ఫీవర్ సర్వే నిర్వహించాలని,దోమలు ఉండే ప్రదేశాలలో యాంటీ లార్వా మందులతో నియంత్రించాలని,ఇండోర్ స్ప్రే,అవుట్డోర్ స్ప్రే కార్యక్రమాలను చేపట్టాలని, చెరువులు కుంటలలో యాంటి లార్వా చర్యలు చేపట్టాలని,వాడకం లేని నీరు ఉన్న ప్రాంతాలలో కెమికల్స్ స్ప్రే చేసి నియంత్రించాలని సూచించారు.శిక్షణ కార్యక్రమంలో వైద్యశాఖ (శిక్షకులు) అసిస్టెంట్ డైరెక్టర్లు విజయ్ కుమార్,నాగయ్య, జిల్లా వైద్య అధికారి డాక్టర్ పరిపూర్ణాచారి,జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వినోద్, డాక్టర్ యశోద, డాక్టర్ పాపారావు, డాక్టర్ సుమన్, వైద్య అధికారులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారిని అండగా నిలుస్తున్న సర్పంచ్ స్వర్ణలత.భాగ్యరాజ్



**సి కే న్యూస్ చేగుంట రిపోటర్ .కొండి. శ్రీనివాస్.డిసెంబర్.21 :** చేగుంట మండల్ చందాయిపేట..గ్రామ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ మెదక్ జిల్లాలోని ఆదర్శ దంపతులుగా నిలుస్తూ ఓ

లినిరుపేద కుటుంబానికి స్థానికసర్పంచ్ స్వర్ణలతభాగ్యరాజ్ అండ దండలు

దశదినకర్మకు 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందచేసిన -స్వర్ణలతభాగ్యరాజు దంపతులు

మానవత్వపు చిరునామాగా నిలుస్తున్న యువనేత

చేగుంటమండల వ్యాప్తంగా అపన్నహస్తం

యువతకు ఆదర్శం-రేపటి ఆశాకిరణం

మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో మరణించిన విషయం తెలుసుకొని స్థానిక సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ గారు కుటుంబాన్ని పరామర్శించి తనకు తోచిన సహాయంగా ఇటీవల మరణించిన అవుబోతుపోచయ్య దశదినకర్మకు గ్రామప్రజల ఆశీర్వాదంతో ఈరోజు చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేసినస్థానిక సర్పంచ్ బుడ్డస్వర్ణలత-భాగ్యరాజ్ గారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత....



**సికే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 21 :**మోట కొండూరు మండలం మదిరే నాంచారి పేట గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి చంద్రకళా రెడ్డి గారి ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన గంధ మల్ల యాదయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ చంద్రకళా రెడ్డి మాట్లాడుతూ నాంచారి పేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి మా శశిధర్ రెడ్డి ఫౌండేషన్ తరపు నుండి మునుముందు చాలా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు.ఫౌండేషన్ డైరెక్టర్లు కంది అనిల్ కుమార్ రెడ్డి కంది శ్వేతా రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి యాస మంగారెడ్డి ఏనుగు నాగిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బచ్చ పర్వతాలు గంధ మల్ల నరేష్ గంధ మల్ల మధు కరుణాకర్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరిగేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి..





జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 21:**పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరిగేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే సూచించారు.గురువారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో భువనగిరి కేంద్రీయ విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని కేంద్రీయ విద్యాలయ కార్యకలాపాలను పిపిటి ద్వారా వీక్షించారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థుల పురోగతిని తెలుసుకున్నారు.అదనపు తరగతులు నిర్వహించి పదవ తరగతి పరీక్షలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని,వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణ పనులను వచ్చే జనవరిలోగా పూర్తి చేయాలని సూచించారు.కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ చంద్రమౌళి,నేషనల్ ప్రాజెక్ట్ కన్స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధి భరత్,పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరిధర్, మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాఫేడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాల సరుకులు పంపిణీ





**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్.డిసెంబర్ 21.**ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం లోని కేఫెడ్ స్వచ్చంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వెంకటాపురం మరియు వాజేడు మండలాల లోని నిరుపేద కుటుంబాలకు ఒక నెలకు కావలసిన నిత్యావసర సరుకులను పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రైస్ బ్యాగ్, ఆయిల్,పసుపు,కొబ్బరి నూనె, కంది పప్పు, గోధుమ పిండి, ఉప్పు, దుప్పట్లు, పిల్లలకు ప్రోటీన్ పౌడర్, మెడికల్, కూరగాయలు మొదలైన నిత్యావసర వస్తువులను 350 కి పైన కుటుంబాలకు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాఫేడ్ డైరెక్టర్ లూర్దు రాజు మాట్లాడుతూ గత ఇరవై ఏళ్లు కాఫెడ్ స్వచ్చంద సంస్థ వెంకటాపురం మరియు వాజేడు మండలాల అభివృద్ధికై మహిళ గ్రూప్స్,చిల్డ్రన్ పార్లమెంట్,యూత్ అండ్ ఫార్మర్ గ్రూప్స్, డ్రాప్ ఔట్ చిల్డ్రన్ కి విద్య,పేద ప్రజలకు నిత్యవసర వస్తువులు ఇవ్వడం, విలేజ్ లో మెడికల్ క్యాంపులు, చైల్డ్ రైట్స్, ట్రైబల్ రైట్స్ పై అవగాహన వంటి ఎన్నో రకాల అభివృధి కార్యక్రమలు చేస్తూ వస్తుందని మరియు ఇకపై తమ సేవలను ఇతర మండలాలకు కూడా విస్తరిస్తుంది అని చెప్పారు. రాబోయే నూతన సంవత్సరం ఇక్కడ వుండే ప్రజలు అందరికి సంతోషాన్ని నింపాలని కోరారు. వారియొక్క సేవ కార్యక్రమాలలో వారికి సహకరిస్తున్న ప్రతిఒక్కరికీ తాము రుణపడి ఉంటామని చెప్పారు. అదే విధముగా చిడెం శివ, చిడెం రవి, మన్యం సునీల్, పర్సిక సతీష్ మాట్లాడుతూ ఈ యొక్క మారు మూలా గ్రామాలు అభివృధి చెందాలి అంటే ఇలాంటి సంస్థలు వుండాలి అని చెప్పారు. ఇలాంటి అభివృధి సేవా కార్యక్రమాలు ఇంకా మరెన్నో ఈ సంస్థ ద్వారా జరగాలని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లూర్ధు రాజు , కో ఆర్డినేటర్ హనుమంతు, కామేష్,ఆనిమేటర్స్ ఇందిరా,పద్మ, ప్రశాంత్,నరేష్,ఉష, భాస్కర్,రమాదేవి,ప్రసాద్,స్వరూప.సుజాల, వెంకటాపురం చర్చ్ ఫాదర్ సుధాకర్, చిడెం శివ, చిడెం రవి, మన్యం సునీల్, పర్సిక సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో భాగంగా ఫారం 6,7,8 దరఖాస్తులను పరిష్కరించాలి....

జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 21:**ఓటరు జాబితా సవరణలో భాగంగా ఫారం 6,7,8 దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే తహసీల్దారులకు సూచించారు.గురువారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ఆయన తాసిల్దారులతో సమావేశమై ఈనెల 16వ తేదీ వరకు వచ్చిన అన్ని రకాల దరఖాస్తులను పరిష్కరించాలని, ఒకే పోలింగ్ కేంద్రం లేదా ఒకే నియోజకవర్గంలో రెండు చోట్ల ఓట్లు ఉన్న వాటిని సరిచేయాలని, ఫోటోలలో తప్పులుంటే ఫారం 8 ద్వారా సరి చేయాలని, పోలింగ్ కేంద్రాల పేర్లు తప్పుగా ఉంటే సరి చేయడానికి ప్రతిపాదనలు పంపాలని,ఈనెల 31 తేదీలోగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల టీముల వివరాలను సిద్ధం చేయాలని తెలిపారు.సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, తహసిల్దారులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీల కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి.....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి





**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 21 :**గ్రామపంచాయతీల కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి సూచించారు.గురువారం నాడు ఆయన తన ఛాంబర్ లో జిల్లా పంచాయతీ అధికారి సునంద, డివిజనల్ పంచాయతీ అధికారులు సాధన,యాదగిరి, మండల పంచాయతీ అధికారులతో సమావేశమై గ్రామ పంచాయతీల కార్యకలాపాలను సమీక్షించారు.జనవరి చివరిలోగా 85 శాతం హౌస్ టాక్స్ వసూలు చేయాలని, ట్రాక్టర్ రుణాలు, సిసి చార్జెస్ పెండింగ్ ఉంచొద్దని,గ్రామ పంచాయతీల ఆడిట్ అభ్యంతరాలపై సమాధానాలు వ్రాయాలని,గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలు పెండింగ్ ఉండొద్దని,గ్రామ పంచాయతీల కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

# బొగ్గు బావులని బొందల గడ్డగా మార్చే ప్రక్రియలో భాగమే ఈ సింగరేణి ఎన్నికలు.

ఐఎఫ్టియు నేత ఎస్వి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 21,**ఇప్పటివరకు పనిచేస్తున్న బొగ్గు బావలను బొందల గడ్డ మాత్రమే ఈ సింగరేణి ఎన్నికల్లో భాగమని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు ఈరోజు ఉదయం కేసిహెచ్పి లో జివిల్బి కేస్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ నాజర్ పాషా అధ్యక్షతన జరిగిన ఈ ఫిట్ మీటింగ్లో కాంగ్రెస్ సాధినేని మాట్లాడుతూ 1998లో ఒకే యజమాన్యం ఒకే కార్మిక సంఘం ఉండాలని కుట్రపూరిత చర్యలతో కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించారని ఆనాటి నుంచి నేటి వరకు గెలుచుకుంటూ వస్తున్న గుర్తింపు సంఘాలను తమ గుప్పిట్లో పెట్టుకుంటూ కార్మిక హక్కులను కాలరాస్తూ ప్రశ్నించే గొంతుకలని అక్రమ కేసులలో ఇరికిస్తూ కోడ్ ఆఫ్ డిసిప్లేన్ పేరుతో కార్మికులని కలవకుండా చేస్తున్నారని వారి సందర్భంగా గుర్తు చేశారు సింగరేణి కార్మికులు రాత్రింబవళ్లు కష్టపడి సింగరేణి నీ లాభాల్లోకి తీసుకువస్తే లాభాల్లో వచ్చిన డబ్బుల్ని డీఎంఎఫ్టీ పేరుతోటి సీఎంఆర్ పేరుతోటి మొత్తం కూడా ఎమ్మెల్యేలకు ఎంపీలకు సీసీ కెమెరాలకు ఖర్చు పెడుతున్నారని సింగరేణి కార్మిక కుటుంబాల కోసం గానీ వారి పిల్లల భవిష్యత్తు కోసం గానీ వారసత్వ ఉద్యోగాల కోసం గానీ సింగరేణి భవిష్యత్తు కోసం గాని ఒక్క రూపాయి కూడా వాడడం లేదని ఇది ఎక్కడి ప్రక్రియ సింగరేణి యాజమాన్యం కార్మికులకు తెలియజేయాలని వారు ప్రశ్నించారు. ఇలాంటి తరుణంలోనే సింగరేణి తన ఏడవ ఎన్నికలను నిర్వహించు కుంటుందని కార్మికులందరూ మేధా శక్తితో ఆలోచించి ప్రశ్నించే గొంతుకుల ను సింగరేణి కాపాడే సంస్థల ని సింగరేణి కోసం నిరంతరం ఉద్యమాలు చేసే విప్లవ కార్మిక సంఘాలైన చక్రంలో సుత్తి గుర్తును గెలిపించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ ఫిట్ మీటింగ్లో జివిల్బి కేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు అనురాధ గౌని నాగేశ్వరరావు జి రాములు పోచమల్లు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు

# అధికారుల నిర్లక్ష్యంతోనే దెబ్బతింటున్న విద్యా వ్యవస్థ...




**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 21:**విద్యా వ్యవస్థను కొంతమంది ఉపాధ్యాయులు రాజకీయం చేస్తున్నారని గురువారం లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి జిల్లా అధ్యక్షులు భూఖ్యా సంతోష్ నాయక్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో పర్యటించి మాట్లాడారు.మండలంలోని మారుమూల తండాలలో గ్రామాలలో సమయానికి ముందే ప్రభుత్వ పాఠశాలకు తాళాలు వేశారన్నారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాల మూతపడుతున్నాయని అందుకు కారణం అధికారులేనని మండిపడ్డారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు సెలవులు , సబ్బులు, నూనెలు ఇవ్వాలి



**సీ కే న్యూస్ ప్రతినిధి / పెంట్లవెల్లి:** ఈశ్వర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెంట్లవెల్లి మండల కేంద్రంలోని గురువారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి పెంట్లవెల్లి ఎంపీడీవో రామయ్య కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు వారి బంధువులు చనిపోతే కూడా సెలవులు ఇవ్వకుండా వేతనాలు కట్ చేయడం దుర్మార్గమనీ ఆయన అన్నారు కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోగా కట్ చేసి వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఐదు నెలల నుండి సబ్బులు నూనెలు బ్లౌజులు మాస్కులు ఇవ్వకపోవడంతో వారు అనారోగ్యానికి గురై రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆయన మాట్లాడుతూ అన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి సెలవులు ఐదు నెలల పెండింగ్లో ఉన్న బ్లౌజులు మాస్కులు ఇవ్వాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కుర్మయ్య, కార్మికులు శ్రీనివాసులు, లక్ష్మి, అంబులమ్మ, చెన్నమ్మ, దేవమ్మ, కలమూరు దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు

## మృతుడు భిక్షపతి కుటుంబానికి ఆర్థిక సహకారం అందించిన యువజన కాంగ్రెస్ నాయకులు నరేష్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు ఎం: మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఉగ్గే భిక్షపతి కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గార్ల చేతుల మీదుగా 10,000 రు.ల ఆర్థిక సహకారం అందించిన యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు సారగండ్ల నరేష్ గారు బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, సీపీఎం కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, రంగ శ్రీను, గూడపూరి స్వామి, లోడి మహేష్, పైళ్ళ రాజు, కమిటికారి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంకన్న గూడెం వీరభద్రవరం వీసా గ్రామసభలు వాయిదా

- సొసైటీ సభ్యులలో ఐక్యత లేకపోవడంతో అడ్డుకున్న గ్రామస్తులు
- ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం ఐటీడీఏ పీవో సిద్ధార్థ జైన్ ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం



**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్. డిసెంబర్ 21** ములుగు జిల్లా( నూగూర్) వెంకటాపురం మండలం అంకన్న గూడెం వీరభద్రవరం ఇసుక సొసైటీ గ్రామసభలు నిర్వహించగా భద్రాచలం ఐ టి డి ఏ పి ఓ సిద్ధార్థ జైన్ ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ముఖ్య అతిథులుగా హాజరైనారు పక్క గ్రామాల నుండి ఇసుక రీచ్ ల కోసం మా గ్రామాలకు వచ్చారు అని స్థానిక ప్రజలు ఆరోపించడంతో నిలిచిపోయిన గ్రామసభలు జాయింట్ కమిటీ వేద్దామని తద్వారా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుందామని ఈరోజు సభలు వాయిదా వేసిన పిఓ సిద్ధార్థ జైన్ మండలంలో నడుస్తున్న క్వారీ ల మీద నియంత్రణ లేదు కానీ కొత్త క్వారీలు ఎందుకు అంటున్న స్థానిక ప్రజలు ప్రస్తుతం నడుస్తున్న క్వారీలలో భారీగా అక్రమాలు పాల్పడుతున్నారు మీడియాను లోపలికి వెళ్లకుండా అడ్డుకుంటున్న సొసైటీ సభ్యులు భారీ యంత్రాలతో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు పట్టించుకోని అధికారులు గ్రామసభలలో మాత్రం నీతులు చెబుతారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు.

## చేగుంటలో 22 వ తేదీన ఖేలో ఇండియా అండర్ 14 అండర్ 18 సీనియర్ మహిళల రగ్బీ ఎంపికలు

**సీకే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ డిసెంబర్ 21 :** ఈనెల 22వ తేదీన చేగుంటలోని ఆదర్శ పాఠశాల ఆవరణలో అండర్ 14, అండర్ 18, సీనియర్ మహిళల ఖేలో ఇండియా రగ్బీ పోటీల ఎంపికలు ఉన్నాయని కోచ్ కర్ణం గణేష్ రవికుమార్ తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారిణిలు ఉదయం 9 గంటలకు ఆదర్శ పాఠశాల పిడి వెంకటేష్ కు తమ తమ ఆధార్ కార్డు, జన్మదిన ధ్రువపత్రంతోపాటు,బ్యాంక్ అకౌంట్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని ఆయన తెలిపారు. ఇక్కడ మంచి ప్రతిభ చూపిన క్రీడాకారిణిలను ఈ నెల 23, 24 తేదీల్లో సికింద్రాబాద్లోని రైలు నిలయం పక్కన గల ఆర్పీబీ గ్రౌండ్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 23 వ తేదీ నాడు జూనియర్, సీనియర్,24 వ తేదీ నాడు సబ్ జూనియర్ పోటీలు ఉంటాయని ఆయన తెలిపారు.మూడు పోటీలలో మొదటి స్థానం సాధించిన టీమ్ కు 50,000,రెండవ స్థానం సాధించిన టీమ్ కు 30,000,మూడవ స్థానం సాధించిన జట్టుకు 20000 వేలు నగదు బహుమతి ఖేలో ఇండియా నుండి ఉంటుందని తెలిపారు.

# కోవిడ్ పట్ల అప్రమత్తంగా వుండాలి.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 21,** గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలో ని కలెక్టర్ చాంబర్ లో కోవిడ్ ముందస్తు నియంత్రణ చర్యలపై వైద్యశాఖ అధికారులతో నియంత్రణ చర్యలపై సమీక్షించారు. జిల్లాలో కోవిడ్ వ్యాప్తి చెందకుండా ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో మే నెల నుంచి కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదు కాలేదన్నారు. ఇప్పుడు కొవిడ్ లక్షణాలున్న వారికి పరీక్షలు చేయాలని చెప్పారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో కొవిడ్ బెడ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొవిడ్ నియంత్రణకు డ్రగ్స్, ఆక్సిజన్, వెంటిలేటర్లు, పీపీఈ కిట్లు, మాస్క్ లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముక్కోటి ఉత్సవాలకు వచ్చే భక్తులు కోవిడ్ నిబంధనలు పాటించాలని చెప్పారు. తప్పనిసరిగా మాస్కులు ధరించాలని చెప్పారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి శిరీష మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం.



- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 21,**

గురువారం భద్రాచలంలో ఉత్తర ద్వార దర్శనం, గోదావరిలో స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమాలను పరిశీలించారు. కలెక్టర్ ఉత్తర ద్వారదర్శన సెక్టార్లను, హంసవాహనం ట్రయల్రన్ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 22వ తేదీన జరగనున్న స్వామి వారి తెప్పోత్సవం, 23వ తేదీ ఉదయం జరుగనున్న ఉత్తర ద్వారదర్శన కార్యక్రమాలకు విచ్చేయు భక్తులు మన అతిథులని, వారు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులు స్నానాలు ఆచరించడానికి బారికేడింగ్ దాటి గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట నియంత్రణ చేయాలని చెప్పారు. హంసవాహనంనకు ముందు, వెనుక రెండు పైలెట్ నాటుపడవలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 40 మంది గజ ఈత గాళ్లు, 20 నాటు పడవలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అలాగే పర్ణశాలలో 20 మంది గజ ఈతగాళ్లు, 12 నాటుపడవలు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. బాణసంచాలు కాల్చు సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఉత్తర ద్వారదర్శనం వీక్షణకు విచ్చేయు భక్తులు కేటాయించిన సెక్టార్లులో ప్రవేశానికి తప్పని సరిగా టిక్కెట్ కలిగి ఉండాలని చెప్పారు. భక్తులకు ఎవరికి కేటాయించిన సెక్టార్లులో వారే ప్రవేశించాలని చెప్పారు. ఏర్పాట్లు పర్యవేక్షణ, భక్తులు క్రమపద్ధతి పాటించేందుకు ప్రతి సెక్టారుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. సెక్టార్, లైజన్, ప్రోటోకాల్ విధులు కేటాయించిన అధికారులు ఉత్సవాలు పూర్తయ్యేంత వరకు విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రతి సెక్టారును భక్తులు గుర్తించేందుకు వీలుగా సైన్బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తుల యొక్క వాహనాలు నిలుపుదల చేసేందుకు పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం, బ్రిడ్జి ప్రక్కన, జూనియర్ కళాశాల మైదానం, మార్కెట్ యార్డులలో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పార్కింగ్ ప్రాంతాల నుండి భక్తులు దేవాలయం వరకు వచ్చేందుకు ప్రత్యేకంగా 25 ఆటోలు ఏర్పాటు చేశామని, అట్టి ఆటోలకు భక్తులు నామమాత్రపు ధర చెల్లిస్తే సరిపోతుందని చెప్పారు. కోర్టు ప్రాంగణం, తానీషా కళ్యాణ మండపం, రాయల్ లాడ్జి, దేవాలయంలో స్వామి వారి ప్రసాదపు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పట్టణంలో రెండు రోజులు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని, భక్తులు యంత్రాంగానికి సహకరించాలని చెప్పారు. భక్తులకు సమాచారం అందించేందుకు కొత్తగూడెం బస్టాండు, రైల్వే స్టేషన్, భద్రాచలం బ్రిడ్జి పాయింట్, (టోల్గేట్) బస్టాండు, స్నాన ఘట్టాలు, విస్తా కాంప్లెక్సు, కూనవరం రోడ్, మార్కెట్యార్డు, చర్ల రోడ్లలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తప్పిపోయిన భక్తులు సమీపంలోని సమాచార కేంద్రాల్లో కానీ, భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము 08743-232444 నెంబర్లుకు కాల్ చేయాలని చెప్పారు. సమాచార కేంద్రాల్లో భక్తులకు ఉపయోగపడు సమాచారపు కరపత్రాలు అందుబాటులో ఉంచాలని డిపిఆర్ ఓను ఆదేశించారు. అత్యవసర సేవలకు అత్యవసర చికిత్సా కేంద్రాలు ఏర్పాటుతో పాటు భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో బెడ్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. అత్యవసర చికిత్సా కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఏదేని అత్యవసర సేవలకు వినియోగించడానికి వీలుగా అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారిని ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సుదూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అదనపు సర్వీసులు ఏర్పాటు చేయాలని ఆర్టిసి అధికారులను ఆదేశించారు. పారిశుద్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బంది ఏర్పాటుతో పాటు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను కేటాయించాలని డిపిఓకు సూచించారు. భక్తులు వేడుకలు వీక్షించేందుకు వీలుగా సెక్టార్లులో ఎస్ఈడి టివిలు ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులకు సూచించారు. హెరీటల్లో తినుబండారాలు, స్వామివారి తీర్థ ప్రసాదాల నాణ్యతలు పర్యవేక్షణ చేయాలని పౌర సరఫరాలు, ఆహార తనిఖీ అధికారులను ఆదేశించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని మిషన్ బగీరథ అధికారులకు సూచించారు. విధులు కేటాయించిన అధికారులకు, సిబ్బంది గుర్తింపు కార్డులు ధరించాలని, గుర్తింపు కార్డు ఉంటేనే అనుమతి ఉంటుందని చెప్పారు. 22, 23 తేదీల్లో మద్యం, మాంసాహారం విక్రయాలు నిలిపి వేయాలని ఆబ్కారి, పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. రాంబాబు, మధుసూదన్ రాజు, ఎఎస్పి పరితోష్పంకజ్, ఆర్డీఓ మంగీలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ-మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ సిండ్రోమ్, పెర్ఫొరేషన్ పెరిటోనిటిస్‌తో పోరాడుతున్న ఆరేళ్ల చిన్నారి ప్రాణాలను కాపాడిన అంకుర హాస్పిటల్

**సీ కే న్యూస్ :** వైద్య నైపుణ్యం మరియు స్థిరత్వంకు అసాధారణమైన నిదర్శనంగా, ప్రముఖ స్త్రీ మరియు శిశు సంరక్షణ ఆసుపత్రి అయిన అంకుర హాస్పిటల్, వివిధ ప్రాణాంతక పరిస్థితులతో పోరాడుతున్న చిన్నారి ప్రాణాలను కాపాడిన ఉదంతం ఇది నారాయణఖేడ్ ప్రాంతం కు చెందిన దంపతులు యాదగిరి, స్రవంతి ల కూతురు పేరు గీతిక ఆరేళ్ల వయస్సు గల బాలిక ప్రాణాలను కాపాడింది. డెంగ్యూ-మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ సిండ్రోమ్, పెర్ఫొరేషన్ పెరిటోనిటిస్ , ఫంగల్ సెప్సిస్‌తో బాధపడుతున్న బాలికకు జ్వరం, మూర్ఛలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ప్రవర్తనలో మార్పు మరియు మలం లో రక్తం వంటి లక్షణాలు కనిపించడంతో పాటుగా పరిస్థితి విషమించడంతో మదీనాగూడ సెంటర్‌లోని అంకుర విమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ కు తీసుకువచ్చారు. ఆమె తీవ్రమైన కాలేయ వైఫల్యం, మూత్రపిండ వైఫల్యం మరియు ప్రమాదకరంగా తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్ తో బాధపడుతున్నట్లుగా ప్రాథమిక పరీక్షలు సూచించాయి. ఆమె పరిస్థితి అత్యంత విషమంగా ఉండటం తో వెంటనే ఆమె దగ్గరకు మదీనాగూడలోని అంకుర ఆసుపత్రికి చెందిన నిపుణుల బృందం హాజరైంది. ఆమెను ఆసుపత్రిలోని అత్యాధునిక లెవెల్ 3 పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పిఐసియు)లో చేర్చారు. బాలిక పరిస్థితి అధునాతన ఇంటెన్సివ్ కేర్ జోక్యం మరియు పర్యవేక్షణను కోరింది. ఆమెను వెంటిలేటర్ సపోర్టుపై ఉంచారు, ఆమె రక్తపోటును మెరుగుపరచడానికి మందులు మరియు బ్లడ్ కౌంట్ స్థిరీకరించడానికి అవసరమైన మద్దతు అందించారు. ఆమెకు డెంగ్యూ సోకినట్లు విచారణలో తేలింది. "ఆమె చికిత్స యొక్క ప్రారంభ దశలలో ఆమె శ్వాసకోశ పనితీరులో గణనీయమైన మెరుగుదల కనిపించింది మరియు ప్రారంభ వెంటిలేటర్ మద్దతు తర్వాత, నాసల్ కాన్యులా మరియు గది గాలి ఆక్సిజన్‌కు మేము ఆమెను విజయవంతంగా తీసుకురాగలిగాము" అని డా. ఎస్ కళ్యాణ్ కుంచపూడి, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్, అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ అన్నారు. అయినప్పటికీ, రోగికి పెర్ఫొరేషన్ పెరిటోనిటిస్ అభివృద్ధి చెందడంతో వైద్య ప్రయాణం ఊహించని మలుపు తిరిగింది, ఇది డెంగ్యూ అనారోగ్యం యొక్క అరుదైన సమస్యలలో ఒకటి, అత్యవసర లాపరోటమీ దీనికి అవసరం. పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ జమీర్ అర్లికర్ చిన్న ప్రేగులో సుమారు 15 చిల్లులు కనుగొని విజయవంతంగా చికిత్స చేశారు . తొలుత కాస్త నయమవుతున్నట్లుగా కలిపించినప్పటికీ ఆ తరువాత ఆ బాలిక మరిన్ని సవాళ్లను ఎదుర్కొంది, అది రెండవ లాపరోటమీ మరియు ప్రేగు చికిత్స కు దారితీసింది. అదనంగా, ఆమె ప్రేగు యొక్క ఫంగల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడింది, దీనితో ఆమెకు యాంటీ ఫంగల్ చికిత్సలు అవసరం పడ్డాయి. ఆమెకు మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ సిండ్రోమ్ ఉంది, మరియు ప్రతి అవయవ వ్యవస్థను జాగ్రత్తగా పరిశీలించి, ఆమె వైద్య పరిస్థితిని స్థిరీకరించేందుకు వైద్యులు హాజరయ్యారు. "పీడియాట్రిక్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్ మరియు న్యూరాలజిస్ట్‌లతో సహా వివిధ పీడియాట్రిక్ సూపర్ స్పెషలిస్ట్‌ల నిపుణులచే స్థిరమైన పర్యవేక్షణతో ఐ సి యూ లో మల్టీడిసిప్లినరీ కేర్ అవసరమయ్యే పిల్లలలో ఆమె ఒకరు. ఆమె మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ - కిడ్నీ, లివర్, బ్లీడింగ్ - కోగ్యులేషన్ ను విజయవంతంగా నిర్వహించారు మరియు ఆమె వాటి నుండి పూర్తిగా కోలుకుంది" అని డాక్టర్ కళ్యాణ్ చెప్పారు. 6 వారాల పాటు ఆమె వివిధ పరిస్థితులతో పోరాడిన తరువాత వైద్య బృందం అనుకూలీకరించిన పునరావాస కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇప్పుడు రోగి మద్దతు లేకుండా నడవగలదు మరియు రాయడం మరియు పెయింటింగ్ చేయడం ప్రారంభించింది."సుదీర్ఘమైన మరియు క్లిష్టమైన ప్రయాణం తర్వాత, ఆరేళ్ల చిన్నారి ఆరోగ్యం నిలకడ గా వున్న స్థితిలో విజయవంతంగా డిశ్చార్జ్ చేయబడింది" అని అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ లోని పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ వసుధ బి సంతోషంగా చెప్పారు."ఈ సంక్లిష్టమైన డెంగ్యూ కేసులో రికవరీ మరియు సానుకూల ఆరోగ్య ఫలితాలతో నేను చాలా సంతృప్తి చెందాను. మల్టీడిసిప్లినరీ మరియు హై-క్వాలిటీ హొలిస్టిక్ హెల్త్‌కేర్‌ను అందించడానికి మేము మా కేంద్రంలో అవిశ్రాంతముగా పని చేస్తాము మరియు ఈ సందర్భంలో విజయవంతమైన రికవరీ మా బృందం యొక్క అవిశ్రాంత ప్రయత్నాలకు ధృవీకరణ" అని లిఅంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రెన్ , మదీనాగూడ మెడికల్ డైరెక్టర్ మరియు సీనియర్ పీడియాట్రిషియన్, డా. పి. సందీప్ రెడ్డి అన్నారు. చికిత్స యొక్క విజయానికి నిపుణులైన ఇంటెన్సివిస్ట్‌లు, పీడియాట్రిక్ సర్జన్లు మరియు స్పెషలిస్ట్‌లతో కూడిన అంకితమైన బృందం యొక్క సహకార ప్రయత్నాలే కారణమని చెప్పవచ్చు, అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రెన్ వద్ద వీరందరూ సమిష్టిగా పనిచేస్తున్నారు. ఆరేళ్ల చిన్నారి కోలుకోవడం వైద్య సంఘం యొక్క అచంచలమైన నిబద్ధతకు, సంక్లిష్ట వైద్య సవాళ్లను ఎదుర్కోవడంలో సహకార నైపుణ్యం యొక్క శక్తికి నిదర్శనంగా నిలుస్తుంది అని వారు ఈ సందర్భంగా అన్నారు.

# అమెరికన్ల పొదుపు మంత్రం.. న్యూఇయర్ రిజల్యూషన్లలో ఇదే టాప్

ఏడాదిలో ఖర్చులు తగ్గించుకోవడంపై మెజారిటీ పౌరుల దృష్టి

ఆరోగ్యంపై దృష్టి సారించాలనే నిర్ణయానికి రెండో స్థానం

స్టాటిస్టా కన్జూమర్ సర్వేలో వెల్లడించిన అమెరికన్లు




కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టే వేళ కొత్త ఆలోచనలు, కొత్త మార్పులకు శ్రీకారం చుట్టడం సాధారణమే. వచ్చే ఏడాదిలో చేయదలచుకున్న పనులతో న్యూఇయర్ రిజల్యూషన్స్ ను చాలామంది సిద్ధం చేసుకుంటారు. ఇలా సిద్ధం చేసుకున్న లిస్ట్ లో ఎన్నింటిని అమలు చేస్తామనే విషయం వేరే సంగతి. అయితే, ఈసారి అమెరికన్లు మాత్రం పొదుపు మంత్రం పాటించాలని గట్టిగా నిర్ణయించుకుంటున్నారు. మెజారిటీ అమెరికన్ల న్యూఇయర్ రిజల్యూషన్ ఇదేనని స్టాటిస్టా కన్జూమర్ సర్వే తేల్చింది. ఖర్చులు తగ్గించుకుని డబ్బు పొదుపు చేయాలని చాలామంది భావిస్తున్నారని పేర్కొంది. కొత్త ఏడాదిలో ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని మరికొందరు భావిస్తున్నారట. డబ్బు పొదుపు తర్వాత అమెరికన్ల ఆలోచన దీనిచుట్టే తిరుగుతోందని వివరించింది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, అధిక బరువును వదిలించుకోవాలని గట్టిగా నిర్ణయించుకుంటున్నారని తెలిపింది.

**2024 ఏడాదికి అమెరికన్ల టాప్ రిజల్యూషన్స్ ఇవే..**

1. వీలైనంత పొదుపు చేయడం. ఏకంగా 59 శాతం మంది అమెరికన్లు దీనికే ఓటేశారు.
2. వ్యాయామానికి కేటాయిస్తున్న సమయం మరింత పెంచాలని 50 శాతం మంది భావిస్తున్నారు.
3. ఏదిపడితే అది తినడం కాకుండా హెల్తీ ఫుడ్ తీసుకోవాలని 47 శాతం మంది నిర్ణయించుకున్నారు.
4. కుటుంబంతో, స్నేహితులతో గడిపేందుకు మరింత సమయం కేటాయించాలని 40 శాతం మంది..
5. అధిక బరువును వదిలించుకోవాలని 35 శాతం మంది..
6. దుబారా, అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని 26 శాతం మంది..
7. సోషల్ మీడియాలో గడిపే సమయాన్ని తగ్గించుకుంటామని 19 శాతం మంది..
8. ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో ఒత్తిడి తగ్గించుకోవాలని 19 శాతం మంది నిర్ణయించుకున్నారని స్టాటిస్టా కన్జూమర్ ఇన్ సైట్స్ వెల్లడించింది.

## దప్పు కొట్టడం ఆపండి.. ఈ వీడియో చూడండి.. మాజీ ఉప రాష్ట్రపతి అన్సారీని మోదీ అవమానించిన వీడియోను షేర్ చేసిన జైరాం రమేశ్



రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్‌ను టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ పార్లమెంటు వెలుపల అవమానించారంటూ బీజేపీ నేతలు మండిపడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఓ వీడియోతో కౌంటర్ ఎటాక్ ప్రారంభించారు. ప్రధానమంత్రి హోదాలో స్వయంగా అప్పటి ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ హమీద్ అన్సారీని పార్లమెంటు వేదికగా అవమానించారని, కావాలంటే చూసుకోండంటూ వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. అన్సారీ మతాన్ని ఎత్తి చూపుతూ ఆయన గుర్తింపును తక్కువ చేసే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
పార్లమెంట్ లైబ్రరీ ఆడిటోరియంలో సాయంత్రం జరిగిన వీడ్కోలు కార్యక్రమంలోనూ మోదీ అదే 'పాట' చాలా చక్కగా పాడారని ఎద్దేవా చేశారు. ఇలాంటి అల్ప ప్రధాని, ఆయనకు డప్పు కొట్టేవారు ఇప్పుడు రాజ్యాంగ అధికారులకు అన్యాయం జరిగిపోయినట్టు శోకాలు గుప్పిస్తున్నవారు అత్యంత నీచులు, కపటవాదులు, అవకాశవాదులని తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు.

## సమోసా పెట్టలేదు.. అందుకే సీరియస్ చర్చ జరగలేదు: జేడీయూ

ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' భేటీపై జేడీయూ లీడర్ సునీల్ కుమార్ పింటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఈ సమావేశం విజయవంతమైందని, పార్టీల మధ్య సీట్ల పంపకానికి సంబంధించి చర్చ జరిగిందని కూటమి నేతలు ప్రకటించారు. అయితే, ఈ మీటింగ్ కు ప్రతిపక్షాల నుంచి పెద్దపెద్ద నేతలంతా వచ్చినా సీరియస్ చర్చ మాత్రం జరగలేదని, దీనికి కారణం ఈ మీటింగ్ లో సమోసా పెట్టకపోవడమేనని సెటైర్లు వేశారు. నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్న కాంగ్రెస్ పార్టీ.. టీ, బిస్కెట్ మాత్రమే ఇవ్వడంతో వచ్చిన వారంతా అసంతృప్తి చెందారంటూ చమత్కరించారు. నిధులు సమకూర్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఇటీవలే విరాళాల సేకరణ మొదలు పెట్టిన విషయాన్ని గుర్తుచేస్తూ.. కూటమి తర్వాతి మీటింగ్ నాటికి విరాళాల సొమ్ము చేతికందుతుందని, తప్పకుండా సమోసా పెడతారని ఆశాభావంతో ఉన్నట్లు చెప్పారు. కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ ఒక్కటై 'ఇండియా కూటమి'గా ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ కూటమి ఏర్పాటు విషయంలో జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ మొదటి నుంచి చురుగ్గా వ్యవహరించారు. కూటమి తరఫున ప్రధాని అభ్యర్థిగా నితీశ్ ను ప్రకటించాలంటూ జేడీయూ నేతలు మొదట్నుంచీ డిమాండ్ చేస్తున్నారు. దీనిపై కూటమి నేతలు ఎలాంటి ప్రకటన చేయలేదు.. తొలి మూడు మీటింగ్ లలోనూ ఎలాంటి చర్చ జరగలేదు. తాజా సమావేశంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను ప్రధాని అభ్యర్థిగా ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను ఖర్గే సున్నితంగా తిరస్కరించారు. అయితే, జేడీయూ నేతలు మాత్రం మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే ఆ పార్టీ నేత సునీల్ కుమార్ పింటూ తాజాగా సెటైర్లు వేస్తున్నారు. నితీశ్ ను కూటమి ప్రధాని అభ్యర్థిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఈ 3 అంశాలపై అసెంబ్లీ వేదికగా జ్యుడీషియల్ విచారణకు ఆదేశిస్తున్నాం: రేవంత్ రెడ్డి

విద్యుత్ రంగం అవకతవకలపై అసెంబ్లీలో వాడీవేడిగా చర్చ

అవసరమైతే విచారణ జరిపించుకోవచ్చంటూ జగదీశ్ రెడ్డి సవాల్

ఛత్తీస్ గఢ్ తో విద్యుత్ కొనుగోళ్లు, భద్రాద్రి, యాదాద్రి ప్రాజక్టులపై విచారణకు ఆదేశిస్తున్నామన్న రేవంత్



విద్యుత్ రంగంపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. దీనిపై చర్చ సందర్భంగా అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. తమ గత ప్రభుత్వంపై ప్రస్తుత ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. తప్పులు జరిగినట్టు మీరు భావిస్తుంటే జ్యుడీషియల్ ఎంక్వైరీ చేయించాలని సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... గౌరవ సభ్యుడే డిమాండ్ చేశారు కాబట్టి జ్యుడీషియల్ విచారణ జరిపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అసెంబ్లీ వేదికగా చెపుతున్నా... మూడు అంశాలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ వేయిస్తామని చెప్పారు.


విద్యుత్ రంగంలో చోటు చేసుకున్న అవకతవకలు రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేయాలనే శ్వేతపత్రాన్ని విడుదల చేశామని రేవంత్ తెలిపారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టులో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. మీ ఉద్దేశాలు ఏమిటో విచారణలో తేలుతాయని చెప్పారు. ఛత్తీస్ గఢ్ ప్రభుత్వంతో విద్యుత్ కొనుగోళ్లపై విచారణకు ఆదేశిస్తున్నామని తెలిపారు. కేంద్రం తక్కువ ధరకు విద్యుత్ ఇస్తున్నా... అధిక ధరకు ఛత్తీస్ గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్లకు ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. రెండో అంశంగా 1,080 మెగావాట్ల భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్, మూడో అంశంగా యాదాద్రి పవర్ ప్రాజెక్టులపై కూడా విచారణకు ఆదేశిస్తున్నామని చెప్పారు. కరెంట్ అనే సెంటిమెంట్ ను గత ప్రభుత్వం ఆర్థిక అవసరాలకు వాడుకుందని రేవంత్ మండిపడ్డారు. ఛత్తీస్ గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్లపై ఆనాడు ప్రశ్నించిన తమను అసెంబ్లీ నుంచి మార్షల్స్ చేత బయటకు గెంటించారని దుయ్యబట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పని చేసిన విద్యుత్ నిపుణులను మారుమూల ప్రాంతాలకు బదిలీ చేశారని అన్నారు. 24 గంటల విద్యుత్ పంపిణీ చేశామని అబద్ధాలు చెపుతున్నారని విమర్శించారు.

## కుప్పకూలిన 'ఎక్స్' సేవలు.. యూజర్ల అయోమయం!

ఈ ఉదయం 11 గంటల నుంచి అందుబాటులోకి రాని సేవలు

యాక్సెస్ కావడం లేదంటూ వేలాదిమంది ఫిర్యాదులు

ఇప్పటి వరకు స్పందించని ఎక్స్





మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫాం ఎక్స్ (గతంలో ట్విట్టర్) సేవలు ఈ ఉదయం కుప్పకూలాయి. అకౌంట్‌ను యాక్సెస్ చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు విఫలం కావడంతో ఏం జరిగిందో తెలియక లక్షలాదిమంది యూజర్లు అయోమయానికి గురయ్యారు. ఈ ఉదయం దాదాపు 11 గంటల నుంచి సేవలు అందుబాటులోకి రాకుండా పోయాయి. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ఓపెన్ అవుతున్నా.. అసంపూర్తిగా ఉండడంతోపాటు ఎక్స్ చేసే వీలు లేకుండా పోయింది. కొందరు యూజర్లు అయితే తమకు పోస్టులు కూడా కనిపించలేదని సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు. ఎక్స్ యాక్సెస్ లభించకపోవడాన్ని పలు టెక్ సైట్లు కూడా నిర్ధారించాయి. ఈ ఉదయం తమకు ఎక్స్ యాక్సెస్ లభించలేదంటూ 67 వేల మందికిపైగా ఫిర్యాదు చేశారు. ఇండియన్ వెర్షన్ వెబ్‌సైట్స్‌కు ఇలాంటి ఫిర్యాదులే 4,800 వచ్చాయి. సేవలు నిలిచిపోవడంపై ఎక్స్ నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు.

## నష్టాల్లో ప్రారంభమై లాభాల్లో ముగిసిన మార్కెట్లు

359 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

105 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ

2.27 శాతం పెరిగిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేరు విలువ



దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు లాభాల్లో ముగిశాయి. ఈ ఉదయం మార్కెట్లు నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ... ఆ తర్వాత రిలయన్స్, హెచ్డీఎఫ్సీ వంటి ప్రధాన కంపెనీల షేర్లు కొనుగోళ్ల మద్దతుతో రాణించడంతో మార్కెట్లు లాభాల్లోకి మళ్లాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 359 పాయింట్లు లాభపడి 70,865కి చేరుకుంది. నిఫ్టీ 105 పాయింట్లు పెరిగి 21,255కి ఎగబాకింది.

**బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:**
పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (2.27%), హెచ్డీఎఫ్సీ బ్యాంక్ (1.82%), కోటక్ బ్యాంక్ (1.66%), రిలయన్స్ (1.38%), ఎన్టీపీసీ (1.29%).

**టాప్ లూజర్స్:**
బజాజ్ ఫైనాన్స్ (-1.61%), యాక్సిస్ బ్యాంక్ (-1.34%), హెచ్సీఎల్ టెక్నాలజీస్ (-1.04%), మహీంద్రా అండ్ మహీంద్రా (-0.80%), బజాజ్ ఫిన్ సర్వ్ (-0.73%).

## కలవరపెడుతునన్న కరోనా... హైదరాబాద్ లో 7 కొత్త కేసుల నమోదు

దేశంలో మళ్లీ బెంబేలెత్తిస్తున్న కరోనా కొత్త వేరియంట్

గత 24 గంటల్లో 358 కొత్త కేసులు నమోదు

తెలంగాణలో కొవిడ్ చికిత్స పొందుతున్న 14 మంది

కరోనా గురించి యావత్ ప్రపంచం మరిచిపోతున్న తరుణంలో... మళ్లీ కరోనా భూతం బెంబేలెత్తిస్తోంది. కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కలవరపెడుతోంది. మన దేశంలో కూడా కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. దేశ వ్యాప్తంగా గత 24 గంటల్లో 358 కొత్త కేసులు నమోదయ్యాయి. ఇదే సమయంలో కరోనా కారణంగా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ మూడు మరణాలు కూడా కేరళలో సంభవించాయి. కొవిడ్ సబ్ వేరియంట్ జేఎన్.1ను తొలుత కేరళలో గుర్తించారు. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే గత 24 గంటల్లో కొత్తగా 6 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఈ కేసులన్నీ హైదరాబాద్ లోనే నమోదు కావడం గమనార్హం. ప్రస్తుతం 14 మంది కొవిడ్ చికిత్స పొందుతున్నారని వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. ఏపీలో కూడా కొత్త వేరియంట్ కేసులు నమోదయినట్టు సమాచారం. కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. కరోనా కట్టడికి అన్ని చర్యలను చేపట్టాలని అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. ఇప్పటికే పలు రాష్ట్రాలు మాస్క్ లు ధరించాలని ప్రజలకు సూచించాయి.

## జగన్ కు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న జగన్

జగన్ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలన్న మోదీ

పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న వైసీపీ శ్రేణులు



ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఈరోజు పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీలకు అతీతంగా ముఖ్య నేతలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా జగన్ కు గ్రీటింగ్స్ తెలియజేశారు. 'ఏపీ సీఎం శ్రీ జగన్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను' అని ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రికి ఏపీ రాష్ట్ర గవర్నర్ కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.
మరోవైపు జగన్ పుట్టిన రోజును వైసీపీ శ్రేణులు, అభిమానులు ఘనంగా జరుపుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో కూడా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. రక్తదాన శిబిరాలను, అన్నదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఆసుపత్రుల్లో రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్నారు. ఏపీలోని అన్ని నియోజకవర్గాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టారు.

CK చంద్ర కాంత్ NEWS తెలుగు దినపత్రిక

## 'ఉచిత ప్రయాణం' మహిళా సాధికారతా?

ఒక సమాజం ఎదుగుదలకు అభివృద్ధి, సంక్షేమం రెండూ అవసరం. ఇవి ఒక దానితో మరొకటి ముడిపడి ఉన్న అంశాలు. ఈ రెండింటి మధ్య సమతుల్యత ఉండాలి. అప్పుడే సమాజాల దశ, దిశ తప్పక మారిపోతాయి. గల్ఫ్ దేశాలే ఇందుకు ఒక చక్కటి ఉదాహరణ. అపార చమురు నిక్షేపాలు, తక్కువ జనాభా ఉన్న గల్ఫ్ దేశాల ప్రభుత్వాలకు తమ పౌరులను ఇళ్ళలో కూర్చోబెట్టి వారిని పోషించే స్తోమత ఉన్నది. అయితే ఉచిత వసతులు, సేవల వల్ల జాతి నిర్మాణం కుంటుపడుతుందనేది ఈ ప్రభుత్వాల భావన. కనుకనే అవి తమ ప్రజలను కష్టపడి పని చేసే విధంగా ప్రోత్సహిస్తున్నాయి. ఎట్టి పరిస్థితులలోనూ ఉచిత తాయిలాలకు ససేమిరా అంటున్నాయి. ప్రజాస్వామ్య దేశాలలో ఎన్నికలు క్రమేణా ఒక ప్రహసనంగా మారుతున్నాయి. ఉచిత పథకాల ప్రలోభాలతో ప్రభుత్వాలు అధికారంలోకి వస్తున్నాయి. గంపగుత్తగా ఓట్లను కొనుగోలు చేసే దుష్ట సంప్రదాయానికి అవి అలవాటు పడ్డాయి. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అటువంటి ప్రలోభాలలో ఒకటి. ప్రపంచ సంపన్న దేశాలలో ఖతర్ ఒకటి. జనాభా కేవలం మూడు లక్షలు మాత్రమే. వీరందరికీ సుఖప్రదమైన జీవితాన్ని సమకూర్చడం ఖతర్ ప్రభుత్వానికి పెద్ద సమస్య కాదు. అయినా ఈ దేశంలో వికలాంగులతో సహా ఎవరికి కూడ ఉచిత ప్రయాణ సదుపాయం లేదు. ప్రపంచ ఫుట్‌బాల్ కప్ చరిత్రలో ఇప్పటి వరకు ఆ టోర్నమెంట్ నిర్వహణకు ఏ దేశమూ చేయని రీతిలో 17 లక్షల కోట్ల రూపాయాలను ఖర్చు చేసింది, అయినా ఫీఫా ఫుట్‌బాల్ పోటీల సందర్భంగా వివిధ స్టేడియంల దాకా ప్రజలకు ఉచిత ప్రయాణ వసతి కల్పించేందుకు ఖతర్ ససేమిరా అంది. సౌదీ అరేబియా ఇటీవలి కాలంలో మహిళా సాధికారితకు అత్యధిక ప్రాధాన్యమిస్తోంది. అయితే మహిళలకు బస్సు ప్రయాణాలను ఉచితం చేయలేదు. 500 కోట్ల డాలర్ల వ్యయంతో నిర్మించిన ప్రిన్సెస్ నూర్ మహిళా విశ్వవిద్యాలయ విద్యార్థినులకు కూడ ఉచిత ప్రయాణ వసతి లేదు. విద్యకు ఎనలేని ప్రాధాన్యమిచ్చే ఈ ధనిక దేశం ఇప్పుడిప్పుడు ప్రాథమిక తరగతుల బాలలకు మాత్రం ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తోంది. మరో ధనిక దేశం కువైత్ కూడా ఇటీవలే ఇటువంటి ఉచిత ప్రయాణ వసతి కల్పించింది. దుబాయితో సహా అన్ని ఎమిరేట్లలో విద్యార్థులకు సైతం 50 శాతం రాయితీ ఉంది. అయితే సెలవు రోజులలో ఈ రాయితీ ఎవరికీ వర్తించదు. భారత్ విషయానికి వస్తే, ఢిల్లీలో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయం ఉన్నది. రాజకీయ ప్రయోజనాలను సాధించుకునేందుకే మహిళలకు ఈ వసతి కల్పించారనడంలో సందేహం లేదు. ఢిల్లీ శివారు కాలనీలలో నివసిస్తున్న మహిళలు అనేకమంది శ్రామిక స్త్రీలు. ప్రత్యేకించి ఇళ్ళలో పాచిపనులు చేసే వారు అధికం. వీరి ఓట్ల కోసమే ఈ వినూత్న పథకం. అయితే ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయానికి అనర్హులు. పైగా ఢిల్లీ రాష్ట్రంలో కేవలం 1400 కిలోమీటర్ల రహదారులు మాత్రమే 70 శాతం ప్రయాణికుల అవసరాలు తీరుస్తాయి. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు వచ్చేసరికి ఈ పథకం దిశ, దశ తప్పిందనే భావన కలుగుతోంది. ఆర్టీసీకి పటిష్ఠ యంత్రాంగమున్నది. అదొక సువ్యవస్థిత సంస్థ. అయినా కూడా ఆర్టీసీ నష్టాలలో నడవడానికి కారణమేమిటి? అధికారంలో ఉన్న పార్టీల ప్రభుత్వ విధానాలే కారణం కాదూ? వాటి పరాకాష్ఠే ఇప్పుడు మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం! 32,445 కిలోమీటర్ల నిడివి గల రోడ్లు ఉన్న తెలంగాణలో ఉచిత బస్సు రవాణా అంత తేలికైన వ్యవహారం ఏమీ కాదు సుమా! మహిళలకు కల్పించిన ఉచిత ప్రయాణ సదుపాయం కారణంగా కొత్త బస్సులు కొనుగోలు లేక ఢిల్లీ ప్రజా రవాణా సంస్థ కుదేలైంది. కర్ణాటకలో మహిళా ప్రయాణికుల సంఖ్య 5 లక్షల నుంచి 40 లక్షలకు దాటడంతో ఆ సదుపాయాన్ని ఎలా కొనసాగించాలనే విషయమై అక్కడి కాంగ్రెస్ సర్కార్ అగమ్యగోచర పరిస్థితి నెదుర్కొంటోంది. ఒక్క మహిళలకే కాదు, అందరికీ ఉచిత ప్రయాణ విధానాన్ని ప్రవేశపెట్టవచ్చు. అయితే ఇందుకు పూనుకునే ముందు మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి పరచాల్సిన అవసరమున్నది. నిన్న మొన్నటి వరకు రహదారుల రంగాన్ని నిర్లక్ష్యం చేశారు. ఆ తరువాత ప్రధాన రోడ్లన్నిటినీ ప్రైవేటుపరం చేశారు. టోల్‌గేట్ల వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఇప్పుడు ఉచిత రవాణా అంటున్నారు. ఇవి పరస్పర వైరుధ్యం కల్గిన ఆంశాలు. ప్రాణాపాయ పరిస్థితులలో రోగులను జిల్లాల ఆసుపత్రుల నుంచి హైదరాబాద్‌కు తరలించేందుకు ఖరీదైన ప్రైవేట్ అంబులెన్సుల పై ఆధారపడవలసివస్తోంది. సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్య గురించి పట్టించుకునే వారే కరువయ్యారు. మహిళలు అందరికీ ఏ రకమైన నిర్దేశిత యోగ్యతలు లేకుండా హడావుడిగా ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణ పథకం ఇప్పుడు దేశవిదేశాలలోని భారతీయులలో ఒక చర్చనీయాంశంగా ఉన్నది. ఈ పథకం ముమ్ముందు మరో రైతు బంధు కాకూడదని ఆశిద్దాం.

# కేన్సర్ కు ప్రధాన కారకాలు ఇవే.. జాగ్రత్త!

### స్థూలకాయం, కుటుంబ చరిత్ర, నిశ్చల జీవనంతో రిస్క్

### పొగాకు నమలడం, పొగతాగడం ప్రమాదకరం

### డీజిల్ వాహనాల వ్యర్థాలు, అనారోగ్యకర ఆహారం పట్ల జాగ్రత్త

సమాజాన్ని పట్టి పీడిస్తున్న జబ్బులలో కేన్సర్ అత్యంత కీలకమైనది. ప్రతి ఒక్కరూ దీని గురించి మెరుగైన అవగాహనతో ఉండడం వల్ల, దీని బారిన పడకుండా చూసుకోవచ్చు. అసలు ఇది ఎందుకు వస్తోంది? అనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ, పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. 2025 నాటికి భారత్ ను కేన్సర్ పట్టి పీడిస్తుందంటూ 2022లో బీఎంసీ కేన్సర్ లో ప్రచురితమైన ఓ అధ్యయనం హెచ్చరించింది. భారతీయులకు ప్రధానంగా ఐదు రకాల కేన్సర్లు ముప్పుగా పరిణమించాయి. లంగ్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్, ఈసోఫాజియస్ కేన్సర్, ఓరల్ కేన్సర్, స్టొమక్ కేన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. వీటికి వైద్యులు చెబుతున్న కారణాలు ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**లంగ్ కేన్సర్**


సిగరెట్ల అలవాటు లంగ్ (ఊపిరితిత్తులు) కేన్సర్ కు ప్రధాన కారణంగా ఉంటోంది. మరి సిగరెట్ తాగని వారిలోనూ ఇటీవలి కాలంలో ఈ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆస్బెస్టాస్, ఆర్సెనిక్, సిలికా, డీజిల్ వాహనాలు విడుదల చేసే పొగ లంగ్ కేన్సర్ కు కారణమవుతున్న ఇతర ముఖ్య కారకాలు. కనుక వీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. కుటుంబంలో కేన్సర్ చరిత్ర ఉంటే, వారసులకు కూడా వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. మొత్తం కేన్సర్ కేసుల్లో లంగ్ కేన్సర్ కేసులు 6 శాతంగా ఉంటున్నాయి.

**బ్రెస్ట్ కేన్సర్**

మన దేశంలో నమోదవుతున్న మొత్తం కేన్సర్ కేసుల్లో బ్రెస్ట్ కేన్సర్ కేసులు 13 శాతంగా ఉంటున్నాయి. ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన (పోస్ట్ మెనోపాజ్) మహిళల్లో దీని రిస్క్ ఎక్కువ. కానీ, యువతుల్లోనూ ఇది వెలుగు చూస్తోంది. వారసత్వంగా బీఆర్ సీఏ1, బీఆర్ సీఏ2 జీన్స్ మ్యుటేషన్ ఉన్న వారిలోనూ దీని రిస్క్ ఎక్కువ. అధిక బరువు, హార్మోన్ల రీప్లేస్ మెంట్ థెరపీ, శారీరకంగా కదలికల్లేని జీవనం దీనికి కారణమవుతున్నాయి.

**ఈసోఫాజియల్ కేన్సర్**

అన్న వాహికకు వచ్చేది ఇది. పొగాకు నమిలే అలవాటు,



పొగతాగడం వల్ల దీని రిస్క్ ఎక్కువ ఉంటుంది. అచలేసియా అనే మెడికల్ కండీషన్ వల్ల కూడా ఇది వస్తుంది. అచలేసియా అనేది అన్న వాహిక కండరాలకు సంబంధించి సమస్య. అన్నవాహికలో నరాలు దెబ్బతినడం వల్ల కూడా అచలేసియా వస్తుంది. అనారోగ్యకర ఆహార సేవనం, స్థూలకాయం, కొన్ని రకాల ఆహార కెమికల్స్ కూడా దీనికి కారణమవుతాయి.

**ఓరల్ కేన్సర్**

గొంతులో వచ్చే కేన్సర్ కు ఎక్కువ శాతం పొగాకు నమిలే అలవాటే కారణంగా ఉంటోంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పీవీ) వల్ల కూడా ఓరల్ కేన్సర్ వస్తుందని ఇటీవలే అధ్యయనాలు గుర్తించారు. హెచ్ పీవీ అనేది స్త్రీలలో గర్భాశయ ముఖద్వార కేన్సర్ కు కారణమయ్యేది. నోటితో చేసే శృంగార పనులతో ఇది గొంతు కేన్సర్ కు దారితీస్తుంది. అల్ట్రావయలెట్ కిరణాలు, స్థూలకాయం వల్ల కూడా రావచ్చు.

**స్టొమక్ కేన్సర్**

గ్యాస్ట్రో ఈసోఫాజియల్ రిఫ్లక్స్ అనే సమస్య స్టొమక్ కేన్సర్ కు ప్రధాన కారణంగా ఉంది.ద

హెలికో బ్యాక్టర్ పైలోరి (హెచ్ పైలోరి) అనే బ్యాక్టీరియాతో వచ్చే ఇన్ఫెక్షన్ కూడా దీనికి కారణమవుతుంది. పొట్టలో పాలిప్స్ ఉన్నా, అవి కేన్సర్ కు దారితీయవచ్చు. అన్ని కేన్సర్లలోనూ స్థూలకాయం, నిశ్చల జీవనం, కుటుంబ చరిత్ర ప్రధాన కారణాలుగా ఉంటున్నాయి.

# శరీరంలో అత్యంత ముఖ్యమైన జాయింట్ ఇది.. దీని పట్ల జాగ్రత్త

### జీవిత కాలంలో 80 శాతం బరువును మోసే మోకీలు

### వృద్ధాప్యంలో మోకీలు శస్త్రచికిత్స వద్దనుకుంటే ముందే జాగ్రత్తలు తీసుకోవాలి

### నడక, ఈత, సైక్లింగ్ వ్యాయామాలకు పరిమితం కావాలి

మన శరీర బరువును మోసే అత్యంత ముఖ్యమైన కీలు.. మోకీలు. 15-20 ఏళ్ల క్రితంతో పోలిస్తే నేడు మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఎందుకని అని విశ్లేషిస్తే ఎన్నో విషయాలు బోధపడతాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ మోకీలు పట్ల అశ్రద్ధ పనికిరాదని, దీన్ని జాగ్రత్తగా చూసుకుంటే వృద్ధాప్యంలో శస్త్రచికిత్సల అవసరం ఏర్పడదని నిపుణులు సూచిస్తున్నారు.

మన రోజువారీ జీవితంలో నడకతోపాటు, బరువులు మోయడం, ప్రతి కదలికలోనూ మోకీలు సేవలు కీలకంగా పనిచేస్తుంటాయి. మన జీవిత కాలంలో 80 శాతం బరువును మోకీలే మోస్తుంటుంది. మెట్లు ఎక్కడం, నడవడమే కాదు.. వంగినప్పుడు, జంప్ చేసినప్పుడు, డ్యాన్స్ చేసినప్పుడు, బరువులు ఎత్తినప్పుడు మోకీలు సేవలు కీలకంగా మారతాయని డాక్టర్ శ్రీరామ్ నెనే తెలిపారు.

మోకీలు ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని రకాల వ్యాయామాలు తప్పకుండా చేసుకోవాలి. ఈత కొట్టడం, నడవడం, సైకిల్ తొక్కడం ఇవన్నీ మేలు చేస్తాయి. ఫిజియోథెరపిస్ట్ ని ఒకసారి కలిస్తే నీ స్ట్రెంథెన్ ఎక్సర్ సైజ్ లను చేసి చూపిస్తారు. ఆ తర్వాత రోజువారీగా ఇంట్లోనే చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి యూట్యూబ్ లో వీడియోలు కూడా లభిస్తాయి.



బరువులు ఎత్తడం తదితర కఠిన వ్యాయామాలు చేయడానికి ముందు మోకాళ్ల గురించి ఒక్కసారి ఆలోచించాలి. ఒకేసారి అధిక బరువు వేయకుండా క్రమంగా పెంచుకుంటూ వెళ్లాలి. జాగింగ్, ఫుట్ బాల్ బాస్కెట్ బాల్ వంటి వాటికి దూరంగా ఉండాలి. వీటి కారణంగా మోకీలుకి గాయాలు అవుతాయి. బరువులు ఎత్తేటప్పుడు మోకాలికి బ్రేస్ వేసుకోవాలి.

ఇక మోకీలుపై అధిక బరువు పడకుండా ఉండాలంటే, శరీర బరువు పరిమితికి మించి లేకుండా చూసుకోవాలి. సరైన పాదరక్షలు ధరించాలి. కనీసం గంటకు ఒకసారి అయినా లేచి రెండు నిమిషాలపాటు నడవాలి.

# నభా నటేష్ డెనిమ్‌లో ఫ్యాషన్-ఫార్వర్డ్ వారియర్!



# ఓటీటీలో 'యానిమల్' అన్ కట్ చూడలేమా?



సెన్సార్ లేని కంటెంట్ కావాలంటే నెట్ ఫ్లిక్స్ యాప్‌లోకి వెళ్లాలనేది యూత్ మైండ్ సెట్. ఇప్పుడు ఆ మైండ్ ని అదుపులోకి తెస్తోంది కేంద్ర ప్రభుత్వం. సమాచారప్రసారాల శాఖ పూనుకోవడంతో ఇప్పుడు అందరి మైండ్ సెట్ అవుతోంది. మారిన కొత్త నియమనిబంధనలు నిజంగానే యువతరానికి బిగ్ షాక్ నిస్తున్నాయి. నెట్ ఫ్లిక్స్ అయితే దీనిపై చాలా గుర్రుగా ఉందనేది గుసగుస. ఇటీవలే థియేటర్లలో విడుదలై సంచలన విజయం సాధించిన యానిమల్ సినిమాని కట్స్ లేకుండా నెట్ ఫ్లిక్స్ లో వీక్షించాలని భావించిన వారికి ఇంతలోనే బిగ్ పంచ్ పడింది. మారిన రూల్స్ ప్రకారం సెన్సార్ బోర్డ్ క్లియరెన్స్ ఇచ్చాకే యానిమల్ ని ఓటీటీలో విడుదల చేయాల్సి ఉంటుంది. అంటే సెన్సార్ కట్స్ చెప్పాకే ఈ సినిమాని వీక్షించే వీలుంటుంది. నెట్‌ఫ్లిక్స్‌లో యానిమల్ సెన్సార్ చేయని వెర్షన్ కోసం ఎదురుచూస్తున్న సినీప్రియులకు ఇది తీవ్ర నిరాశ. యానిమల్ అన్‌కట్ వెర్షన్ 3 గంటల 51 నిమిషాల నిడివిని కలిగి ఉంది. ఇది థియేటర్‌లలో విడుదలైన తర్వాత కనీసం 8 వారాల పాటు నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం అవుతుందని అంచనా. అన్‌కట్ వెర్షన్ థియేట్రికల్ వెర్షన్ కంటే మరింత ఆకర్షణీయంగా కల్తీ లేనిదిగా ఉంటుందని ఆశించారు. కానీ సెన్సార్ గడపపై కట్స్ పడిపోవడం ఖాయమైంది. ఏ ఓటీటీ అయినా రా మెటీరియల్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. సున్నితమైన కంటెంట్ పై చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. ధూమపానం, మద్యం సేవించే దృశ్యాలను ఆమోదించాలంటే చట్టబద్ధమైన ముందుజాగ్రత్త లేబుల్‌ను వేయడం తప్పనిసరి. నెట్ ఫ్లిక్స్ కి ఇంతకాలం ముకుతాడు వేసిన వాళ్లు లేరు. కానీ ఇప్పుడు నేరుగా కేంద్ర ప్రభుత్వం పూనుకోవడంతో కొత్త రూల్స్ వచ్చాయి. దీంతో సీబీఎఫ్‌సి నిబంధనలను అనుసరించి కంటెంట్ పరంగా హద్దులు దాటకుండా వెళ్లాల్సి ఉంటుంది. మునుపటిలా యథేచ్ఛగా శృంగార సన్నివేశాలు, ముద్దు సన్నివేశాలు లేదా మతపరమైన విషయాలను రెచ్చగొట్టడం.. స్త్రీలను అగౌరవపరిచే సన్నివేశాలు లేదా డైలాగులు యథాతథంగా ఉపయోగిస్తామంటే పంచ్ పడిపోతుంది. ఇకపై నెట్ ఫ్లిక్స్ కంటెంట్ కి దేశంలో కట్స్ పడిపోవడం ఖాయమైంది. విదేశాల్లోను వీక్షించాలంటే భారతీయ సెన్సార్ షిప్ తప్పనిసరి.

# మర్నా యొక్క ప్రీతీ క్లిక్‌లు



# టీవీ నటి గోల్డ్ శారీ కుచ్చిళ్లు సరి చేస్తుంటే!



టీవీ నటి, మోటివేషనల్ స్పీకర్ .. మూడు డిగ్రీలు సాధించిన అరుదైన వ్యక్తిత్వం నిఖిత శర్మ తాజా సోషల్ మీడియా యాక్ట్ ఇప్పుడు అభిమానుల్లో చర్చకు వచ్చింది. ఎన్ని డిగ్రీలు సాధించినా సంపాదన అనే డిగ్రీ చాలా ప్రత్యేకమైనది. దానికోసం చాలా మంది సెలబ్రిటీలు సినిమా– టీవీ వంటి నటనారంగాలను ఎంచుకున్నారు. నిఖిత కూడా అందుకు అతీతం కాదు. ఇటీవల సోషల్ మీడియా ఆదాయానికి కీలక మార్గంగా మారడంతో నిఖిత నిరంతరం వేడెక్కించే ఫోటోషూట్లు, వీడియోషూట్లను ఇన్ స్టాలో షేర్ చేస్తోంది.తాజాగా నిఖిత బోల్డ్ ఫోటోషూట్ ని షేర్ చేయగా అది యువతరంలో వైరల్ గా మారింది. గోల్డ్ కలర్ స్పెషల్ శారీ కాంబినేషన్ బ్లౌజ్ లో నిఖిత ఎంతో అందంగా వేడిగా కనిపిస్తోంది. ఇదిగో ఇలా అందాలను ఎలివేట్ చేస్తూ టూ బోల్డ్ గా కనిపించింది. అయితే ఇదంతా లైక్ లు క్లిక్ ల కోసం ఒక గేమ్. ఒక్క ఛాన్స్ ప్లీజ్ అని అవకాశాలను వెతుక్కునే రోజులు కావు ఇవి. ట్యాలెంట్ ఫ్లెక్సిబిలిటీ అంతా సామాజిక వేదికలపైనే కనిపిస్తోంది. ఎవరైనా అవకాశాలు ఇవ్వాలంటే డిజిటల్ మీడియాలో తొలిగా సెలబ్ ప్రొఫైల్ ని పరిశీలిస్తే సరి. ఇటీవల నిఖిత శర్మ వరుస ఫోటోషూట్లకు సంబంధించిన ఫోటోలు వీడియోలను పరిశీలిస్తే ఇది అవగతమవుతుంది.